అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్లపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :08 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 10 - సెప్టెంబర్- 2025

## నేపాల్ ప్రధాని కేపీ ఓలీ రాజీనామా
# సైన్యం చేతుల్లోకి పాలన పగ్గాలు!

- వరుసగా మంత్రుల రాజీనామాలు
- ప్రజలు గుమిగూడకూడదని ఆంక్షలున్నా లెక్కచేయకుండా ఆందోళన చేపట్టారు.
- అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు.



ఢిల్లి : నేపాల్‌లో మరోసారి రాజకీయ సంక్షోభం తలెత్తింది. రెండు రోజులుగా సాగుతున్న ఘర్షణలకు బాధ్యత వహిస్తూ ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలి రాజీనామా చేశారు. సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినా నేపాల్?లో ఆందోళనలు సద్దుమణగకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలంటూ ఇంతకుముందు కాఠ్మండూ సహా పలు జిల్లాల్లో యువత ముఖ్యంగా విద్యార్థులు నిరసన చేపట్టారు. ప్రజలు గుమిగూడకూడదని ఆంక్షలున్నా లెక్కచేయకుండా ఆందోళన చేపట్టారు. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు జరిగాయి. మిగతా..2లో

## కెనడాకు కూడా పాకిస్థాన్ పరిస్థితి
# ఎదురవుతుంది



2

ఖలిస్థానీ ఉగ్రవాదుల విషయంలో
కెనడాకు తీవ్ర హెచ్చరిక
ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే పాకిస్థాన్
లాంటి పరిస్థితేనని నివేదిక వెల్లడి
కెనడా గడ్డపై ఖలిస్థానీ ఉగ్ర నిధుల
సేకరణ జరుగుతోందని అంగీకారం
కెనడా ప్రభుత్వ ఆర్థిక శాఖ నివేదికలోనే ఈ నిజాలు వెల్లడి
స్వచ్ఛంద సంస్థల పేరుతో విరాళాలు, డ్రగ్స్ దందాతో నిధుల సేకరణ

## ఆపరేషన్ సిందూర్ వేళ 400మంది
# శాస్త్రవేత్తలు 247 సేవలందించారు

- 400లకు పైగా శాస్త్రవేత్తలు 247, పూర్తి సమయం పనిచేశారని వెల్లడి
- "ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేస్తూ అవసరమైన సమాచారాన్ని అందించాయి.

ఢిల్లి : ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన



2లో..

సంస్థ ఛైర్మన్ వీ నారాయణన్ వివరించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని చెప్పారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేస్తూ అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు 247, పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్‌కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలు అందించాయి"

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో
# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- 105 యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లకు ఆర్థిక సాయంపై వినతి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసమే స్కూళ్లు అని వెల్లడి
- గత ప్రభుత్వ అధిక వడ్డీ అప్పుల భారంపై కేంద్రానికి వివరణ
- అప్పుల రీస్ట్రక్చరింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరిన సీఎం
- భేటీలో పాల్గొన్న తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, అధికారులు



2లో..

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న విద్యా పథకాలకు కేంద్ర సహకారం కోరుతూ ఆయన రెండు కీలక ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. ఈ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. గత ప్రభుత్వం వివిధ పథకాల పేరుతో విచక్షణారహితంగా అధిక వడ్డీలకు చేసిన

## సీఎం రేవంత్ అబద్దాలు..
# అసత్యాల ప్రవాహంలో మునిగిపోయాడు

- రేవంత్ రెడ్డి నోరు విప్పితే అబద్ధాలు తప్ప ఏం లేదని రుజువయింది
- రేవంత్ రెడ్డి మాటలు వింటుంటే అబద్ధాలు కూడా ఆత్మహత్య చేసుకుంటాయి.



2లో..

హైదరాబాద్ : మేడిపండు చూడు మేలిమై ఉండును పొట్ట విప్పి చూడు పురుగులు ఉండును అన్నట్టు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే అబద్ధాలు తప్ప ఏం లేదని రుజువయింది అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆయన తీరు ఎట్లా ఉందంటే అన్నీ వదిలేసి నడి బజార్లో నిలబడ్డట్టుంది. నిండా మునిగినోనికి నాకేముంది అన్నట్టు అబద్ధాలు, అసత్యాల ప్రవాహంలో మునిగిపోయాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మాటలు వింటుంటే అబద్ధాలు కూడా ఆత్మహత్య చేసుకుంటాయి. గోబెల్స్‌ని మించిపోయిండు రేవంత్ రెడ్డి. ఎల్లంపల్లి ప్రాజెక్టును మేమే కట్టామని అంటాడు. రేవంత్ కత్తెర జేబులో పెట్టుకోని తిరుగుతున్నాడు. ఏడ రిబ్బన్ కనిపిస్తే అక్కడ కత్తిరిస్తున్నాడు. నిన్న రేవంత్ రెడ్డి ప్రారంభించిన ట్యాంకులు కేసీఆర్ హయాంలో ప్రారంభించినవి. ఎల్లంపల్లి ప్రాజెక్టు మేమే కట్టామంటున్నారు. మీలాగా చిన్నగా ఆలోచించి పేర్లు మార్చాలని

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం - ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్

వాయవ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా మీదుగా కొనసాగుతున్న ఆవర్తనం
వచ్చే 24 గంటల్లో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



వాయవ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్రమట్టం నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉంది. ఈ ప్రభావంతో వచ్చే 24 గంటల్లో విజయనగరం, విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ప్రభావంతో బుధవారం అల్లూరి, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్లలో ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. అల్పపీడన ప్రభావంతో 5 రోజుల పాటు ఉరుములతో మిగతా..2లో

## మహారాష్ట్ర నుంచి భారీగా దిగుమతి

తక్కువకు ఇస్తున్నా కర్నూలు ఉల్లిపై అనాసక్తి
మహారాష్ట్ర నుంచే ఉల్లిని దిగుమతి చేసుకుంటున్నహెూటళ్ల యజమానులు
స్థానికంగా పండించిన ఉల్లి వారం, పది రోజుల మించి నిల్వ ఉండటం లేదని వెల్లడి



గతేడాది కర్నూలు జిల్లాలో పండించిన ఉల్లి క్వింటాకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకూ ధర పలికింది. ప్రస్తుతం మహారాష్ట్ర నిల్వలు పెద్ద ఎత్తున వస్తుండటంతో జిల్లాలో సాగైన ఉల్లికి డిమాండ్ తగ్గింది. క్వింటాకు రూ. 1,000 కూడా పలకడం లేదు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి మిగతా..2లో

## కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో
## మంత్రి నారా లోకేశ్ భేటీ



- మీ రికార్డు స్థాయి విజయాల రహస్యం ఏంటని పాటిల్‌ను అడిగిన లోకేశ్
- నిత్యం ప్రజలతో మమేకం కావడమేనని బదులిచ్చిన కేంద్రమంత్రి
- గుజరాత్‌లో పాటిల్ చేసిన అభివృద్ధి పనులపై ఆసక్తికర చర్చ

అమరావతి :ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. సీఆర్ పాటిల్ పోటీ చేసిన తొలి ఎన్నిక నుంచి గత నాలుగు విడతలుగా ఘనవిజయాలు సాధిస్తూ, మిగతా..2లో

# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి....
## తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్

- తొలి త్రైమాసికంలో 10.50 శాతంగా రాష్ట్ర వృద్ధి రేటు
- జాతీయ సగటు 8.8 శాతాన్ని అధిగమించిన ఏపీ ప్రగతి
- రెండంకెల వృద్ధిపై సీఎం చంద్రబాబు సంతృప్తి
- పరిశ్రమల రంగంలో అత్యధికంగా 11.91 శాతం పెరుగుదల
- పూర్తి ఆర్థిక సంవత్సరానికి 17.1 శాతం వృద్ధి లక్ష్యం
- రూ.3.57 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర స్థూల విలువ జోడింపు



మిగతాది 2లో

అమరావతి : సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

### అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం

## యూరియా అందుబాటులో ఉంది
## వారి మాటలు నమ్మొద్దు



- యూరియా సమస్య లేకపోయినా వైఎస్సార్సీపీ కావాలని రాజకీయం చేస్తోంది
- రబీకి 9.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది

అమరావతి : వైఎస్సార్సీపీ హయాంలో యూరియా కోసం రైతులు అవస్థలు పడ్డారని కూటమి ప్రభుత్వం ముందుగానే యూరియా సరఫరా చేసి కొరతకు తెరదించిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు చొరవ వలన, కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడటం వలన అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా 2 రోజుల్లో రాష్ట్రానికి రానుందని వెల్లడించారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా యూరియా సమస్య లేదని వైఎస్సార్సీపీ కావాలని రాజకీయం చేస్తోందని దుయ్యబట్టారు. మిగతా..2లో

### మొదటి పేజీ తరువాయి

## యూరియా అందుబాటులో ఉంది - వారి మాటలు నమ్మొద్దు

రబీకి 9.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. రూ.130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మందికి విత్తనాలు రాయితీతో అందించాం. ఉచిత పంటల బీమా పేరుతో వైఎస్సార్సీపీ మోసం చేసింది'.- అచ్చెన్నాయుడు, మంత్రి రైతుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారు: నాడు వ్యవసాయాన్ని నాశనం చేసిన వైఎస్సార్సీపీ నాయకులు నేడు అన్నదాత పోరు పేరుతో గొడవలు సృష్టిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో యూరియా కొరత లేకపోయినా రైతుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 1,500 టన్నుల యూరియా బ్లాక్ మార్కెట్‌లో అమ్మేసిన చరిత్ర గత ప్రభుత్వ నేతలదని మండిపడ్డారు. మామిడి, పొగాకు, కోకో, ఉల్లికి కూటమి ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతుల్ని ఆదుకుందని తెలిపారు. వైఎస్సార్సీపీ నేతలు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటే తాము 68 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని వెల్లడించారు. 24 గంటల్లో ధాన్యం కొనుగోలు సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. ఉల్లికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించలేదని కానీ తాము క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాతల్ని అన్ని విధాలా ఆదుకుంటున్నామని మంత్రి పార్థసారథి తెలిపారు.

## కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

అంతకంతకు మెజారిటీ పెంచుకుంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయడంపై మంత్రి లోకేశ్ అభినందించారు. ఇంతలా ప్రజల అభిమానాన్ని చూరగొనడం వెనుక విజయ రహస్యం ఏమిటని వాకబు చేశారు. ఈ సందర్భంగా పాటిల్ బదులిచ్చారు. అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ.. వారితోనే ఉండటమే తన విజయ రహస్యమని చెప్పారు. "పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాల అమలుతోపాటు నవసారీని దేశంలోనే మొదటి స్మోక్‌లెస్ జిల్లాగా తీర్చిదిద్దాం. సూరత్ నగర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాం. వస్త్ర%-%వజ్ర పరిశ్రమలకు విధానాలు, మౌలిక వసతులు, సూరత్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ సౌకర్యాలతో అభివృద్ధి చేశాం. నవసారీ పరిధిలోని చిఖ్లీ గ్రామ పంచాయతీని సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద అభివృద్ధి చేయగా, అది దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. రెండో దశ కొవిడ్ సమయంలో, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల ద్వారా కోవిడ్ కేర్ సెంటర్లను ప్రారంభించి సేవలందించాం" అని పాటిల్ వివరించారు. గుజరాత్‌లోని నవసారి లోక్ సభ నియోజకవర్గం ఎంపీగా 2009 నుంచి వరుసగా నాలుగు సార్లు సీఆర్ పాటిల్ ఎన్నికయ్యారు. 2009 లోక్ సభ ఎన్నికల్లో నవసారి నుంచి పోటీ చేసిన సీఆర్ పాటిల్ 1,32,643 ఓట్లతో నెగ్గారు. 2014లో 5,58,116 ఓట్ల మెజారిటీతో దేశంలో 3వ స్థానం, 2019లో 6,88,668 ఓట్ల మెజారిటీతో దేశంలో అగ్రస్థానం, 2024 ఎన్నికల్లో 7,73,551 ఓట్ల భారీ మెజారిటీతో దేశంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇక, ఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో గత 15 నెలలుగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా లోకేశ్ కేంద్రమంత్రికి వివరించారు.

## ఆపరేషన్ సిందూర్ వేళ
## 400మంది శాస్త్రవేత్తలు 247 సేవలందించారు

అని ఛైర్మన్ వీ నారాయణన్ అన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామని తెలిపారు. మరో 2300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. జాతీయ భద్రత, సరిహద్దు సంక్షోభం వంటి సమయాల్లో అంతరిక్ష రంగం కీలకంగా వ్యవహరిస్తుందన్న విషయం ఆపరేషన్ సిందూర్ సమయంలో మరోసారి స్పష్టమైంది. ఆ సమయంలో విస్తృతంగా డ్రోన్లు, మందుగుండు సామగ్రి భారీ స్థాయిలో వినియోగించడం, దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్ వంటి రక్షణ వ్యవస్థ సామర్థ్యాలను పరిశీలించడంలోనూ ఇస్రో కీలక పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖలతో పనిచేస్తోంది. ఇస్రో ప్రస్తుతం టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ శాటిలైట్ (టీడీఎస్), నౌకాదళం కోసం సిద్ధం చేసిన జీశాట్-7ఆర్ ప్రయోగించనుంది. ఇది ఇప్పటికే కక్ష్యలో ఉన్న జీశాట్-7 (రుక్మిణి) స్థానాన్ని భర్తీ చేయనుంది.

### ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో ఇస్రో

అంతకుముందు ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో నిమగ్నమైనట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. ఇటీవలె హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఏడాది నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ ప్రయోగం, అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను కక్ష్యలోకి చేర్చడం వంటి ప్రాజెక్టులు చేపట్టనుందని వివరించారు.

### ఆపరేషన్? సిందూర్?తో కౌంటర్?

జమ్మూకశ్మీర్?లోని పహల్గాంలోకి ఏప్రిల్? 22న పాక్? ఉగ్రవాదులు చొరబడి హిందూ పర్యటకులే లక్ష్యంగా కాల్పులకు తెగబడ్డారు. ఉగ్రవాదుల దాడిలో ఏకంగా 26 మంది మృతిచెందగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్? ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్?, పీఓకేలోని 9 ఉగ్ర శిబిరాలపై దాడులు చేసింది. ఈ ఘటనతో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కుతోంది.

## కెనడాకు కూడా పాకిస్థాన్ పరిస్థితే ఎదురవుతుంది

ఖలిస్థానీ ఉగ్రవాద గ్రూపుల విషయంలో కఠినంగా వ్యవహరించని పక్షంలో కెనడా కూడా భవిష్యత్తులో పాకిస్థాన్ ఎదుర్కొంటున్న తీవ్ర పరిణామాలనే చవిచూడాల్సి వస్తుందని ఓ నివేదిక హెచ్చరించింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించిన పాకిస్థాన్, చివరికి అదే ఉగ్రవాదానికి బలవుతున్న విషయాన్ని గుర్తుచేస్తూ, కెనడా కూడా అదే ప్రమాదకరమైన మార్గంలో పయనిస్తోందని 'ఖల్సా వాక్స్' అనే పత్రిక తన నివేదికలో పేర్కొంది. భారత్‌కు వ్యతిరేకంగా ఖలిస్థానీ వేర్పాటువాదులు కెనడాలో యథేచ్ఛగా కార్యకలాపాలు సాగిస్తున్నా అక్కడి ప్రభుత్వం ఏళ్ల తరబడి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని నివేదిక విమర్శించింది. భారత జాతీయ పతాకాన్ని అవమానించడం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు ఇతర రాజకీయ నాయకులపై బహిరంగంగా విషం చిమ్మడం వంటివి చేస్తున్నా కెనడా ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించడం చూస్తుంటే ఆ గ్రూపులకు ప్రభుత్వ అండదండలు ఉన్నాయనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొంది. ఈ విషయంలో మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారని, ఆయన తర్వాత ప్రధాని పగ్గాలు అందుకున్న మార్క్ కార్నీ అయినా ఈ తప్పును సరిదిద్దుకుంటారో లేదో చూడాలని నివేదిక వ్యాఖ్యానించింది. కాగా, కెనడా ప్రభుత్వం ఇటీవల తొలిసారిగా తమ గడ్డపై ఖలిస్థానీ ఉగ్రవాద గ్రూపులు పనిచేస్తున్నాయని, నిధులు సేకరిస్తున్నాయని అధికారికంగా అంగీకరించడం గమనార్హం. మనీ లాండరింగ్, ఉగ్రవాద నిధుల సేకరణపై కెనడా ఆర్థిక శాఖ రూపొందించిన నివేదికలోనే ఈ వాస్తవాలను అంగీకరించింది. కెనడాతో పాటు మరికొన్ని దేశాల్లోనూ ఈ ఖలిస్థానీ గ్రూపులు నిధులు సేకరిస్తున్నట్లు అనుమానాలున్నాయని ఆ నివేదికలో ప్రభుత్వం పేర్కొంది. స్వచ్ఛంద సంస్థల పేరుతో మోసపూరిత విరాళాలు, డ్రగ్స్ అక్రమ రవాణా, వాహనాల దొంగతనం వంటి మార్గాల్లో ఈ గ్రూపులు నిధులు సమకూర్చుకుంటున్నాయని నివేదిక వెల్లడించింది. సిక్కు ప్రవాసుల నుంచి సేకరించిన విరాళాలను కూడా ఉగ్రవాద కార్యకలాపాలకు దుర్వినియోగం చేస్తున్నాయని తెలిపింది. అంతేకాకుండా, క్రౌడ్ ఫండింగ్, క్రిప్టోకరెన్సీ వంటి ఆధునిక పద్ధతులను కూడా ఉగ్ర నిధుల సమీకరణకు వాడుకుంటున్నట్లు కెనడా ప్రభుత్వ నివేదిక వివరించింది.

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో
# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెనుభారంగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ అధిక వడ్డీల భారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ప్రస్తుతం ఉన్న అప్పులను రీస్ట్రక్చరింగ్ (పునర్‌వ్యవస్థీకరణ) చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించి, రాష్ట్రానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో 'యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ల'ను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్రం అందించాలని నిర్మలా సీతారామన్‌ను ఆయన అభ్యర్థించారు. ఈ రెండు అంశాలపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు సమావేశం అనంతరం సీఎం పేర్కొన్నారు.

## రేవంత్ మాటలు వింటే
## అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకొంటాయి

హైదరాబాద్, సెప్టెంబర్ 09: తెలంగాణ ముఖ్యమంత్రి, గుంపు మేస్త్రి రేవంత్ రెడ్డి.. గోబెల్స్‌కు తాతగా మారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు వింటే అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకుంటాయన్నారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నీళ్లతోనే సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ ప్రాజెక్టును చేపట్టారని ఎద్దేవా చేశారు. మూసీకి ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ నీళ్లు వస్తున్నాయని రేవంత్ పచ్చి అబద్ధాలు చెప్పారంటూ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజక్టులో భాగంగానే మల్లన్నసాగర్‌కు నీళ్లు వస్తున్నాయన్నారు హరీష్ రావు. కేసీఆర్ నిర్మించిన మల్లన్నసాగర్ హైదరాబాద్‌కు వరంగా మారిందని స్పష్టం చేశారు. నిజాలు ఒప్పుకుని.. ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. అన్నీ వదిలేసి.. నడి బజారులో నిలబడినట్లుగా ముఖ్యమంత్రి తీరు ఉందంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజక్టులకు రిబ్బన్లు కట్ చేయటానికి.. జేబులో కత్తెర పెట్టుకుని రేవంత్ రెడ్డి తిరుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కుర్చీకి ఉన్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి తగ్గిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం - ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్

### మొదటి పేజీ తరువాయి

**కూడిన జల్లులు పడే అవకాశం ఉందని**

**వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు.**

**బంగాళాఖాతంలో ఆవర్తనం - ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్**

60 మి.మీ పైగా వర్షపాతం నమోదు: సోమవారం (8-9-2025) విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కొన్ని చోట్ల గంటల వ్యవధిలోనే 60 మి.మీ పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సాయంత్రం ఐదు గంటల వరకు విశాఖ జిల్లా పెందుర్తిలో 81 మి.మీ., అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో 68.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వారాంతంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఏపీతోపాటు తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్రపై దీని ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు విశాఖ జిల్లా గోపాలపట్నంలో సోమవారం భారీ వర్షం కురిసింది. జీవీఎంసీ 92వ వార్డులోని జిల్లా ఉన్నత పాఠశాలలోని ప్రహరీ గోడ.. వర్షానికి



కూలిపోయింది. ఆ సమయంలో విద్యార్థులు పాఠశాలలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపిన సంగతి తెలిసిందే. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందని, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది. మరోవైపు రాబోయే 4 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని అమరావతి వాతావరణ విభాగం తెలిపిన విషయం విదితమే. కోనసీమలో కురిసిన వానల కారణంగా పలు లంక గ్రామాల ప్రజలు వరదతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. 10 లంక గ్రామాల ప్రజలు గోదావరి నదీ పాయలను మరపడవల్లో దాటి రాకపోకలు సాగిస్తున్నారు. కావలిలో 38.8 డిగ్రీల ఉష్ణోగ్రత: రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. రోహిణి కార్తెలో మాదిరిగా ఉదయం పూట కోస్తా జిల్లాల్లోని పలు చోట్ల భానుడు భగభగ మండిపోతున్నాడు. సోమవారం ఎన్టీఆర్, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాల్లో తీవ్రమైన వేడి, ఉక్కపోతతో ప్రజలు అవస్థలు పడ్డారు. బాపట్ల, జంగమేశ్వరపురం, ఒంగోలు, కావలి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలు దాటాయి. కావలిలో అత్యధికంగా 38.8 డిగ్రీలు నమోదైంది. ఇది సాధారణం కంటే 4.3 డిగ్రీలు అధికం.

### మొదటి పేజీ తరువాయి

# మహారాష్ట్ర నుంచి భారీగా దిగుమతి



తక్కువ ధరకే విక్రయిస్తున్నా సరే ప్రజలు, హోటళ్ల యజమానులు, దుకాణదారులు జిల్లా ఉల్లిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ప్రస్తుతం కిలో రూ.12కే విక్రయిస్తున్నా సరే మొగ్గు చూపని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. పేరుకుపోయిన నిల్వలు: కర్నూలు మార్కెట్‌యార్డులో వేల టన్నుల సరకు పేరుకుపోయింది. ఉల్లిని కొనేవారు లేక మార్కెట్ వెలవెలబోతోంది. మహారాష్ట్ర ఉల్లి అయితే 6-8 నెలల పాటు నిల్వ ఉంటుందనీ, కానీ జిల్లాలో సాగైన ఉల్లి వారం, పది రోజుల మించి నిల్వ ఉండటం లేదనీ, అందుకే అక్కడి ఉల్లి తీసుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నామని నగరానికి చెందిన ఓ వ్యాపారి పేర్కొన్నారు. గతంలోని రబీ సీజన్‌లో మహారాష్ట్రలో ఎన్నడూ లేనంత భారీస్థాయిలో ఉల్లిపంట సాగైంది. దాంతో ఈ ఏడాది ఫిబ్రవరి ప్రారంభం నుంచే ఉమ్మడి జిల్లాకు వారానికి 20 లారీల చొప్పున వచ్చింది. అందుకు అనుగుణంగా ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు వారానికి దాదాపు 40 లారీల చొప్పున దిగుమతి చేసుకున్నారు. ఈ విధంగా వారానికి దాదాపు 20 లారీల వరకు పొరుగు సరకు వస్తోంది. ఇలా గడిచిన ఏడు నెలల్లో ఉమ్మడి జిల్లాకు వెయ్యి లారీలకు పైగా దిగుమతి అయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఒక్కో లారీలో 25-30 టన్నులు చొప్పున 30,000 టన్నుల వరకూ వచ్చింది. కట్టడి చేయడంలో అధికారులు విఫలం: మహారాష్ట్ర ఉల్లిని ఉమ్మడి జిల్లాలోకి అనుమతించకుండా కట్టడి చేస్తేనే తమకు కొంతైనా న్యాయం జరుగుతుందని రైతులు అంటున్నారు. పొరుగు రాష్ట్రాలకు చెందిన ఉల్లిని జిల్లాలోకి అనుమతించకుండా అడ్డుకట్ట వేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమైంది. మహారాష్ట్ర సరకుకు అడ్డుకట్ట వేయడంతో పాటు టోకు వర్తకులు, హోటళ్ల యజమానులు, చిరువ్యాపారులు జిల్లాలో పండిన ఉల్లినే కొనేలా చర్యలు చేపడితేనే కొంతమేరకైనా గిట్టుబాటు ధర దక్కే అవకాశం ఉందని ఉల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన ఉల్లిని జిల్లా వ్యాపారులు రవాణా ఖర్చులతో కలిసి క్వింటా రూ.1900తో దిగుమతి చేసుకుంటున్నారు. స్థానికంగా క్వింటా రూ.2 వేల నుంచి రూ.2100తో కిలో రూ.20- రూ.25కు విక్రయిస్తున్నారు. కానీ జిల్లాలో పండిన ఉల్లిని మాత్రం ట్రేడర్లు క్వింటా రూ.600-800 లోపే కొనుగోలు చేస్తున్నారు. సరకు నాణ్యంగా ఉంటే చిరు వ్యాపారులు, హోటళ్లు, వ్యాపారులకు క్వింటా రూ.1000- 1500తో విక్రయిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.10-15 ధర మాత్రమే పలుకుతోంది.

# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...

### మొదటి పేజీ తరువాయి

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

### పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి

జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894



కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

### అధికారులు తెలిపిన వివరాలు...

వ్యవసాయం, అనుబంధ రంగాలు: తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. పరిశ్రమల రంగం: మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. సేవా రంగం: హోటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

# నేపాల్ ప్రధాని కేపీ ఓలీ రాజీనామా
# - సైన్యం చేతుల్లోకి పాలన పగ్గాలు!

### మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ప్రధాని ఓలీ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పదవికి రాజీనామా చేశారు. సోమవారం ఆందోళనల్లో మరణాలకు బాధ్యత వహిస్తూ కేపీ శర్మ ఓలి రాజీనామా చేయాలని, దేశాన్ని విడిచిపోవాలంటూ రెండో రోజూ యువత రోడెక్కారు. అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. నిషేధాజ్ఞలు లెక్కచేయకుండా వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన భద్రతా బలగాలతో ఘర్షణకు దిగారు. ప్రధానిని దొంగగా పేర్కొంటూ కేపీ శర్మ దేశాన్ని వదిలిపోవాలని డిమాండ్ చేశారు. భక్తాపూర్‌లోని బాల్‌కోట్‌లో ఉన్న ఓలీ ప్రైవేటు నివాసానికి నిప్పు పెట్టారు. తర్వాత బల్వతార్‌లోని అధికారిక నివాసంలోకి చొచ్చుకెళ్లారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో కేపీ శర్మ ఓలీ సాయంత్రం ఆరు గంటలకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. పరిస్థితి చక్కదిద్దుదామని యత్నించిన కేపీ శర్మ ఓలి, చర్చలతోనే సంక్షోభం పరిష్కారమవుతుందని చెప్పారు. ఈలోపే తన అధికారిక నివాసంలోకి ఆందోళనకారులు ప్రవేశించడంతో ఆయన పదవికి రాజీనామా చేశారు.

వరుసగా మంత్రుల రాజీనామాలు

వరుసగా రెండోరోజూ ఆందోళనలు కొనసాగడంతో నేపాల్ వ్యవసాయశాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం నిరసనకారుల పట్ల ప్రభుత్వం అనుసరించిన తీరును ఆయన ఖండించారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం వల్ల 19 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన విమర్శించారు. ఆరోగ్య, జనాభా శాఖ మంత్రి ప్రదీప్ పౌడ్యాల్ కూడా తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పటికే ఘర్షణలకు బాధ్యత వహిస్తూ నేపాల్ హోంమంత్రి రమేష్ లేఖక్ రాజీనామా చేశారు. యువత మళ్లీ ఘర్షణకు దిగడంతో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి కాఠ్‌మాండూ, భక్తాపూర్, లలిత్‌పూర్ తదితర జిల్లాల్లో నిరవధిక కర్ఫ్యూ విధించారు. అయినా నిరసనకారులు విధ్వంసం కొనసాగించారు.

సైన్యం చేతుల్లోకి పాలన పగ్గాలు

మరోవైపు ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామాతో నేపాల్ పాలన పగ్గాలు సైన్యం చేతుల్లోకి వెళ్లనున్నాయని తెలుస్తోంది. రాజీనామాకు ముందే కేపీ శర్మ ఓలీ నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్‌తో మాట్లాడారని తెలుస్తోంది. సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని ఆయన అడిగినట్లు పేర్కొన్నాయి. ఓలీ దుబాయ్?కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలను సైన్యం అదుపులోకి తీసుకువస్తుందని పేర్కొన్నట్లు సమాచారం. ఓలీ రాజీనామాతో మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇదేసమయంలో త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. అన్ని విమానాలను రద్దు చేశారు. 300 మంది సైనికులను అక్కడ మోహరించారు. మంత్రులను వారి అధికారిక నివాసాల నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్నారు.

# సీఎం రేవంత్ అబద్దాలు.. అసత్యాల ప్రవాహంలో మునిగిపోయాడు

### మొదటి పేజీ తరువాయి

అనుకోలేదు. నీలాగా దిక్కుమాలిన దివాళాకోరు రాజకీయాలకు కేసీఆర్ పాల్పడలేదు. టిఆర్ఎస్ వచ్చిన తర్వాత నీటిపారుదుల శాఖ మంత్రిగా నేనే ఉన్నాను. ఎల్లంపల్లి ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి పూర్తి కాలేదు. ఆర్అండ్ఆర్ పూర్తి కాలేదు. ల్యాండ్ అక్విజేషన్ పూర్తి కాలేదు. గ్రామ ప్రజలను ఖాళీ చేయించలేదు. టిఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎల్లంపల్లి ప్రాజెక్టును 2052 కోట్లతో పూర్తి చేసి 2016లో పూర్తిస్థాయిలో 20 టీఎంసీల నీళ్లు నింపామని హరీశ్‌రావు గుర్తు చేశారు. మేము నీలాగా చిల్లర రాజకీయాలకు పోలేదు.. నిన్న నువ్వు చేసిన శంకుస్థాపన కూడా మేము నిర్మించిన కాళేశ్వరం నీళ్లనే తీసుకెళ్తున్నావ్. ఎల్లంపల్లి కెపాసిటీ 20 టీఎంసీలు డెడ్ స్టోరేజ్ మూడు టీఎంసీలు. మిగిలిన 17 టీఎంసీల్లో సొంత ఆయకట్టు 1,65,000 ఎకరాలు అంటే 12 టీఎంసీలు పోతాయి. ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తికి ఆరున్నర టీఎంసీలు. మంచిర్యాల నియోజకవర్గంలో గూడెం లిఫ్ట్‌కు మూడు టీఎంసీలు. లోకల్లో రామగుండం లిఫ్ట్‌కు ఒక టీఎంసీ వాడుకుంటాం.. దానికి సామర్థ్యం కంటే ఎక్కువ వాడుతున్నాం ఇప్పటికీ. ఎల్లంపల్లి కెపాసిటీకి మించి మరో 20 టీఎంసీలు హైదరాబాద్‌కి ఎలా తెస్తావు రేవంత్ రెడ్డి? ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నావ్ రేవంత్ రెడ్డి? ఎందుకు గోబెల్స్ ప్రచారం? ముఖ్యమంత్రి కుర్చీకున్న గౌరవాన్ని తగ్గిస్తున్నావు అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఎల్లంపల్లి నుండి మల్లన్న సాగర్‌కు నీళ్లు గాలిలో వస్తున్నాయా..? ఎల్లంపల్లిలో మేడారం దగ్గర మోటర్లు ఆఫ్ చేస్తే మేడారం రిజర్వాయర్లో పడతాయి.. లక్ష్మీ పంప్ హౌస్ ఆన్ చేస్తే వరద కాలువలో పడతాయి. అక్కడి నుంచి మిడ్ మానేరుకు నీళ్లు వస్తాయి.. మిడ్ మానేరు నుండి అనంతగిరి రిజర్వాయర్‌కు వస్తాయి. అక్కడనుండి రంగనాయక సాగర్‌కు వస్తాయి.. రంగనాయక సాగర్ నుండి మళ్లీ మోటార్ ఆన్ చేస్తే మల్లన్న సాగర్‌కు వస్తాయి.. ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరు దాకా కూడా కెనాల్స్ గాని, గ్రావిటీ కెనాల్ కానీ, రిజర్వాయర్లు గాని, సబ్ స్టేషన్లు గాని, పంప్ హౌస్‌లు గాని అన్ని నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. ఇవన్నీ కాళేశ్వరంలో భాగంగానే నిర్మించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ ముందు చూపుతో హైదరాబాద్ మంచి నీటి కోసం మల్లన్న సాగర్‌లో స్లూయిస్ కూడా నిర్మించి పెట్టిండు. గండిపేట దగ్గర కొబ్బరికాయ కొట్టినవంటే ఆ గండిపేటకు హిమాయత్ సాగర్‌కి వచ్చే నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు.. అవి కాళేశ్వరం మోటార్ల ద్వారా వచ్చే నీళ్లు. కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెన్, 203 కిలోమీటర్ల టన్నెల్లు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్. ఈ 15 రిజర్వాయర్లలో ఒక రిజర్వాయర్ మల్లన్న సాగర్. ఇది కాళేశ్వరంలో అంతర్భాగము. కాళేశ్వరం కోసం ఖర్చు చేసిన 93 వేల కోట్లలో నిర్మించింది మల్లన్న సాగర్.. కామన్ సెన్స్ లేకుండా మాట్లాడితే ముఖ్యమంత్రి కుర్చీకున్న గౌరవం తగ్గుతుంది రేవంత్ రెడ్డి.. కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయాలను




కూడా తన విజయంగా రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి ఎగ్జామ్ పెట్టి ఉద్యోగ నియామక ప్రక్రియ పూర్తి చేస్తే కేవలం కాగితం ఇచ్చి ఈ ఉద్యోగాలు నేను ఇచ్చిన అని చెప్పుకుంటున్నాడు రేవంత్ రెడ్డి.. ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లు కట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం. టన్నెల్లు, సబ్‌స్టేషన్లు, కెనాల్స్ పూర్తి చేసింది బీఆర్ఎస్. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి బటన్ నొక్కి సీతారామ ప్రాజెక్టు మేమే నిర్మించినమని చెప్పుకుంటున్నారు.. రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ దగ్గర మీ మంత్రులే నీళ్లు విడుదల చేసి నెత్తి మీద చల్లుకుంటున్నది నిజం కాదా..? అని హరీశ్‌రావు నిలదీశారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (న్యూ కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. అంతకుముందు వర్ని చౌరస్తాలో గల కాళోజీ విగ్రహానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ అంకిత్, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన కొత్త కుర్మ శివకుమార్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :** పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి రాష్ట్ర నాయకులు, ఖమ్మం ఇంచార్జ్ కొత్త కుర్మ శివకుమార్ మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్ష పదవి చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులోని నార్సింగ్ వద్ద ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల జంగన్న, ఎలమందారావు భాను, రవి తదితరులు పాల్గొన్నారు.

## జె.ఆర్ ఫ్రెండ్స్ వినాయక లడ్డుని 8 లక్షల 50 వేలకు కైవసం చేసుకున్న పల్లె గోపాల్ గౌడ్




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** జూనియర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వినాయకుని లడ్డు ప్రసాదమును బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లె గోపాల్ గౌడ్ కైవసం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కేంద్రంలోని జూనియర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం శుభ సందర్భంగా సోమవారం గణనాథుడి మహా ప్రసాదం లడ్డుని వేలంపాటలో 8,50,000/- (ఎనిమిది లక్షల యాభైవేల రూపాయలకు) ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆదిభట్ల గ్రామ మాజీ ఉప-సర్పంచ్, మున్సిపాలిటీ మాజీ కో-ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్ కైవసం చేసుకున్నారు.

## వరిసాగుపై రైతులకు శిక్షణ QSEV ఆధ్వర్యంలో పరిశీలన



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** రైతుల అభివృద్ధి కోసం QSEV ఆధ్వర్యంలో వరి పంటల పరిశీలన విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో TRVK (తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం) చైర్మన్ డా. నిర్మలా మార్గదర్శకత్వంలో మట్టి పరీక్షలు, విత్తనాల నాణ్యత, ఎరువుల వాడకం, నీటి పారుదల వంటి అంశాలపై రైతులకు ప్రత్యేక సూచనలు అందజేయబడ్డాయి. రైతు కృషి దేశ ఆర్థిక వ్యవస్థకు బలమని డా. నిర్మలా పేర్కొన్నారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరించి సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున రైతులు పాల్గొని తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. QSEV ప్రతినిధులు మాట్లాడుతూ %-% ఇలాంటి శిక్షణా, పరిశీలన కార్యక్రమాలు రైతు సంక్షేమం కోసం తరచూ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగం కృష్ణ, ఏవోఓ వినీత్, అఖిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన రాజశేఖర్



**అక్షర విజేత, ఏర్గట్ల :** జెడ్ పి హెచ్ ఎస్ ఏర్గట్ల లో భౌతిక శాస్త్రంలో విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా బోధన చేసే గాండ్ల రాజశేఖర్ ను ఈ సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. అస్సాం రాష్ట్రంలోని ఐఐటి గౌహతిలో జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్-2024 లో దేశం మొత్తం మీద తీసుకున్న 4 ప్రజంటేషన్లలో రాష్ట్రం నుండి పాల్గొన్న ఒకే ఒక ఉపాధ్యాయుడిగా మన నిజామాబాద్ జిల్లా పేరును జెడ్ పి హెచ్ ఎస్ ఏర్గట్ల పాఠశాల ఖ్యాతిని ఉన్నత స్థానానికి తీసుకపోయారని ఉపాధ్యాయులు తెలిపారు. అలాగే హైదరాబాద్ లో జరిగిన సైన్స్ అకాడమీ టెక్ మహీంద్రా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ పొందినారు. సౌత్ ఇండియా ఐకానిక్ అవార్డ్ 2024 కూడా పొందారని అన్నారు. వీరి శ్రద్ధగల బోధనశైలి, పాఠశాలలో విద్యార్థులలో విజ్ఞానానికి చూపిన రకరకాల ప్రయోగాలు బోధన కారణంగా ఈ గౌరవం పొందడం ప్రత్యేకమైన ఘనత. ఈ ఎంపిక ఉపాధ్యాయుని వ్యక్తిగత ప్రతిభను మాత్రమే కాకుండా, పాఠశాల, జిల్లా విద్యా రంగానికి గర్వకారణంగా నిలుస్తుందనీ పి ఆర్ టి యు ఏర్గట్ల మండల అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు ఆయన కృషిని తెలియజేస్తూ ప్రశంసించారు.

# విద్యా రంగంలో జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం









**గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిలుపు**

**పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్**

**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి సమాజంలో మరేదీ లేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ నిజామాబాద్ జిల్లాను విద్యా రంగంలో అగ్రభాగాన నిలుపుదామని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకిత భావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవం నిర్వహించారు. జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవగా, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి గురుపూజోత్సవానికి శ్రీకారం చుట్టిన మీదట, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన 40 మంది ఉపాధ్యాయులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలు, జ్ఞాపికలను బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ప్రభుత్వ బడులలో చదివే పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే బృహత్ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ ఆదర్శ పాటశాల కమిటీల ద్వారా కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నారని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర బడ్జెట్లో 10 శాతం వరకు నిధులు రూ. 22 వేల కోట్లను విద్యా రంగానికి కేటాయించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, మౌలిక వసతుల పెంపు, కొత్త డైట్ మెనూ అమలు వంటి చర్యల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని అన్నారు. దీనిని గుర్తించిన అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడులలలో చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారని, అన్ని పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. ప్రభుత్వ బడులలో ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు ప్రీ-స్కూల్స్ ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. మార్కులు, ర్యాంకుల ప్రాతిపదికన కాకుండా దేశానికి భావిభారత పౌరులను అందించే సంకల్పంతో విద్యార్థులకు ఆయా సబ్జెక్టులతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, ధ్యానం, యోగా వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సులభంగా విద్యార్థులు ఆకళింపు చేసుకునే రీతిలో ఆధునిక పద్ధతుల్లో బోధన చేయాలని హితవు పలికారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక విద్యను అందిస్తూ, విద్యా శాఖ ఔన్నత్యాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని సూచించారు. సమాజ ప్రగతి, నడవడిక ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుందని, దీనిని గుర్తెరిగి ప్రతి ఉపాధ్యాయుడు తమ విధులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని అన్నారు. జిల్లాలో విద్యా రంగం పనితీరు ఎంతో సంతృప్తికరంగా ఉందని, ప్రైవేట్ పాఠశాలలతో ప్రభుత్వ బడులు పోటీ పడుతున్నాయని ప్రశంసించారు. అయితే, గతేడాది సాధించిన ఫలితాల కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు నమోదు చేసేలా నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, వార్షిక పరీక్షలకు కనీసం ఆరు మాసాల ముందు నుండే నిర్దిష్ట ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ బడులలోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, క్రీడా మైదానాలు, సరిపడా తరగతి గదులు, ఆహ్లాదకర వాతావరణం, అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇంకనూ అవసరమైన బడులలో వసతుల మెరుగు కోసం ప్రభుత్వం జిల్లాకు రూ. 42 కోట్ల నిధులను కేటాయించిందని, సదుపాయాల కల్పన కోసం వీటిని వెచ్చిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులపై, చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ట్రిపుల్ ఐ.టీ, ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలలో ప్రవేశాలు పొందేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని, అందుకే ప్రభుత్వం విద్యా హక్కుకు చట్టబద్ధత కల్పించిందని గుర్తు చేశారు. విద్యారంగంతోనే సమాజ ప్రగతి, అన్ని రంగాల అభివృద్ధి ఆధారపడి ఉంటాయని అన్నారు. దీనిని గుర్తిస్తూ, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని, బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మారుతున్న సామాజిక పరిస్థితులు, అధునాతన శాస్త్ర, సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త పద్ధతుల్లో విద్యను బోధించేలా ఉపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు నిత్య విద్యార్థిగా కృషి చేయాలని అన్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్), సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి రంగాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందింపజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు టి.హరిచరణ్, టి.సురేష్ కుమార్, డి.రవీందర్, సి.హెచ్.రాంప్రసాద్, స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు జి.రాజశేఖర్, ఎస్.మల్లేష్, బి.శ్రీనివాస్ రాజు, ఓ.శ్రీనివాస్, ఎం.ప్రశాంత్ కుమార్, ఎన్.శ్రీనివాస్, పి.గణేష్, హెచ్.స్రవంతి, సయ్యద్ అబ్దుల్ నయీం, పి.గంగాధర్, ఎం.సుజాత, ఏ.లక్ష్మీనారాయణ, టి.సాయిలు, ఏ.స్వప్న, ఎస్జీటీలు, పీ.ఈ.టీలు బి.శివకుమార్, పెద్ది రమణ, షేక్ అబ్దుల్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నంబి శ్రీనివాస్, ఎన్.విజయలక్ష్మి, ఏ.రాజు, వి.సునీత, టి.వెంకటేశ్వర్లు, వై.శ్రుతిమ, అల్తాఫుద్దీన్ పర్వేజ్, డి.నరేంద్రశేఖర్, స్పెషల్ అవార్డ్స్ విభాగంలో సి.హెచ్.శంకర్, టి.సాయన్న, ఎండీ.హాఫీజుద్దీన్, ఆదిల్ అహ్మద్, నెల్ల శ్రీనివాస్, జి.కిషన్, ఎస్.శ్రీనివాస్, డీ.సునీత, కె.సుజాత, ఏ.రమేశ్ లను ఘనంగా సత్కరించారు. సీతయ్య, నాగజ్యోతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీస్ ఇమేజ్ పెంచేవిధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి









**బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజల్లో పోలీస్ ఇమేజ్ పెంచేవిధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. మంగళవారం మధ్యాహ్నం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సందర్శించారు. ముందుగా సిపి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం యూనిఫామ్ టర్న్అవుట్, కిట్ ఆర్టికల్స్ చెకింగ్ చేశారు. తదుపరి పోలీస్ కమిషనర్ బోధన్ ఏసిపి, బోధన్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, బోధన్ రూరల్ ఎస్సైలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పోలీస్ విభాగం నిర్విరామంగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. బోధన్ రూరల్ పిఎస్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో, సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి, అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు.ఈ పోలీస్ స్టేషన్ మహారాష్ట్ర సరిహద్దు వరకు ఉన్నందున అక్కడి నుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై నిఘా వ్యవస్థ పటిష్ట పరిచి అక్కడి పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని ఆదేశాలు జారిచేసారు. ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది 24%శ%7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా బోధన్ ఏ.సి.పి పి.శ్రీనివాస్, బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు, బోధన్ ఎస్హెచ్ఓ వెంకట నారాయణ, బోధన్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, బోధన్ రూరల్ జె.మచ్చేందర్, ఏడపల్లి ఎస్ఐ రమ, రెంజల్ ఎస్ఐ చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజా కవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ నారాయణరావు (జననం సెప్టెంబరు 9, 1914 – మరణం నవంబరు 13, 2002) కాళోజీ నారాయణరావు అతను తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. అతను రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజీ. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు.అతను స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు.అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు అని అన్నారు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో రూపుకడతాయి. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడిందని అన్నారు. అదేవిధంగా మందమర్రి ఏరియా లో ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి దిశగా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు. జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జి.ఎం కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పలు దొంగతనలకు పాల్పడుతు ఓ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న వ్యక్తి అరెస్ట్

**సీఐ సిహెచ్ కర్ణాకర్ రావు**



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్, సంపత్ రావుడీఎస్పీ భూపాలపల్లి ఆదేశాల మేరకు,గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు పలు దొంగతనం కేసులలో నిందితుడయిన దురిశెట్టి నిరంజన్, తండ్రి శంకర్ వయస్సు 28 సంవత్సరాలు వృత్తిరీత్యా హెూటల్ వ్యాపారం జంగేడు గ్రామం లో నిర్వహిస్తూ పలు దొంగతనాలకు పాల్పడగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో అతనిపై తేది 08.09.2025 ప్రివెంటివ్ డిటెన్షన్ డిపి చట్టం అమలు చేశారు.నిందితుడిపై పలు పోలీస్ స్టేషన్ లలోదొంగతనంకేసులనమోదయినాయి. ఒక్క భూపాలపల్లి జిల్లాలోనే దాదాపు20కిపైగాకేసులునమోదయినాయి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతూ,ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ పలుమార్లు పోలీసుల హెచ్చరికలు చేసినప్పటికీ తన తీరు మార్చుకోకుండాదొంగతనాలనుకొనసాగించాడు.రెండు నెలల క్రితం 1000 కోటర్స్ లో దొంగతనానికి పాల్పడిన కేసు గణపురం పోలీస్ స్టేషన్లో నాలుగు కేసులు నమోదు చేయబడినవి. దీంతోజిల్లాపోలీసులునిందితునిపై ఉన్న రికార్డులు నేర ప్రవర్తనను సమగ్రంగా పరిశీలించి ప్రజా శాంతి పరిరక్షణ కోసం ప్రివెంటివ్ డిటెన్షన్ డిపి చట్టం కింద అదుపులోకి తీసుకున్నారు.ప్రస్తుతం నిందితుడిని చర్లపల్లి జైలుకు తరలించి జైల్లో ఉంచారు.జిల్లా ప్రజలకు శాంతి భద్రత కల్పించడం మా బాధ్యత ఇటువంటిఅలవాటు పడిన నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోబడునని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరేఐపీఎస్,సంపత్రావుడి.ఎస్.పి ,గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు.

# రాష్ట్రస్థాయిలో యోగాసనం పోటీల్లో పాల్గొన్న సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చిన్నారులు







**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో యోగ శిక్షణ చేసిన పిల్లలు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోవడం జరిగింది. ఈ సందర్భంగా సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్ పర్సన్, యోగా గురువు, క్లాసికల్ డాన్సర్, ఎరవెల్లి మెర్సీరాణి మాట్లాడుతూ మా అకాడమీ నుండి రాష్ట్రస్థాయికి నలుగురు పిల్లలు ఎర్రవెల్లి సమీక్ష, బోర్ల అక్షయ, బోర్ల సాయి, డి శ్రీ వైష్ణవి, చిన్నారులు సెప్టెంబర్ 7 న నిర్మల్ లో దివ్య గార్డెన్ లో జరిగిన తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జూనియర్ సబ్ జూనియర్ కార్యక్రమంలో పిల్లలు పాల్గొనడం జరిగింది మెడల్స్ సర్టిఫికెట్స్ అందుకోవడం జరిగింది. రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి రాజశేఖర్ చిన్నారులను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

### బీజేపీ పార్టీ ఆద్వర్యంలో చిగురుమామిడి లో రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దహనం





**అక్షర విజేత: చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆద్వర్యంలో యూరియా పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం తీరును నిర్వహిస్తున్న రాస్తా రోకో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం యూరియా అందించడం లేదని చేసిన ఆరోపణలను ఖండిస్తూ రాష్ట్రానికి సరిపడ యూరియా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పంపిందని దానిని రైతులకు పంపిణీ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు అంతే కాకుండా చిగురుమామిడి మండల గత సంవత్సరం ఏప్రిల్ 1 వ తేది నుండి సెప్టెంబర్ 1వ తేది వరకు 15.33 మెట్రిక్ టన్నులు కేంద్రం నుండి పంపగా ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేది నుండి సెప్టెంబర్ 8 వ తేది వరకు 17.10 మెట్రిక్ టన్నుల యూరియా మన చిగురుమామిడి మండలానికి కేంద్రం లోని నరేంద్ర మోడి ప్రభుత్వం పంపిందని గతేడాది వర్షాకాలం సిసన్ కంటే 2.23 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినా దానిని పంపిణీ చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి గారే అధికారుల సమన్వయ లోపం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని తెలిపారు.ఒకవైపు హుస్నాబాద్ శాసన సభ్యులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు అవసరానికంటే ఎక్కువ యూరియా తీసుకొని నిల్వ పెట్టుకున్నారని మాట్లాడటం రైతులను అవమానించడమేనని వెంటనే పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు రైతులు రోజు రాత్రి పగలు చెప్పులు లైన్ లో పెట్టి పరిస్థితి రావడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత వైఖరే కారణమన్నారు గత 11 సంవత్సరాలుగా రానటువంటి యూరియా కొరత ఇప్పుడే ఎందుకు వస్తుందని పరిపాల చేత కాకపోతే వెంటనే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగాలని లేదంటే ఇప్పటికైనా వెంటనే రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్,ముంజ చంద్రయ్య,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,గునుకుల మధుసూదన్ రెడ్డి, జంగా శ్రీనివాస్ రెడ్డి,గర్దస్ సతీష్ కంది శంకర్, బుర్ర శ్రీనివాస్, గందె చిరంజీవి, నడిగొట్టు కిరణ్,పడాల శ్రీనివాస్, పెసరి హరీష్,మామిడి రమేష్, గుళ్ళ వెంకటేశం, చీమూర్తి తిరుపతి, బండి ఆది రెడ్డి,పింగిలి రాంరెడ్డి, బూత్ అధ్యక్షులు శ్యామ కూర చంద్రశేఖర్ రెడ్డి,దొంత కర్ణాకర్,ముద్దిగిరి రాజు, మొర సంపత్ రెడ్డి, పెండ్యాల రాజేందర్, సంపత్ రెడ్డి,బండి సందీప్, కయ్యం రజనీకాంత్, జూపాక రాకేష్, నమిలికొండ ప్రశాంత్, గోపాగొని శ్రీనివాస్, గుళ్ళ రాజు,గుళ్ళ సంతోష్, యెన్నం సంతోష్, ఆకుల అజయ్,పీరల రవిందర్, సిద్దెంకి అనిల్, కంటే ప్రణయ్,జెరిపోతుల కుమార్,కట్ల సంపత్, మావురపు శరత్ ,నీల భూమయ్య తదితరులు పాల్గొన్నారు

# కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయండి









### పెన్షనర్ల బకాయిలను తక్షణం విడుదల చేయాలి
### రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నేత వీరస్వామి

**అక్షర విజేత ఖమ్మం:-** కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్దరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)రాష్ట్ర సంయుక్త -అధ్యక్షులు జి. వీరస్వామి డిమాండ్ చేశారు. పెన్షనర్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య, నాన్చివేత ధోరణిని అవలంభిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మంజిల్లా జనరల్ బాడీ సమావేశం మంగళవారం దుగ్గినేని సత్యనారాయణరావు హాల్ (జెడ్పి మీటింగ్) లో జరిగింది. జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీరస్వామి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు 15 -మాసాలు గడిచిన రావడం లేదని ఉద్యోగ విరమణ తర్వాత వచ్చే మొత్తంతో కొందరి జీవితం ఆధారపడి ఉందన్న విషయాన్ని ప్రభుత్వం మరిచిపోతుందని -వీరస్వామి తెలిపారు. పింఛన్దారులకు సంబంధించిన బకాయిలను తక్షణం విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాగ్రంథాలయసంస్థలు,మార్కెట్ కమిటీలలో సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లకు ఇతర పెన్షనర్ల మాదిరిగా ట్రెజరీల ద్వారా పెన్షన్ల చెల్లింపులు జరిగేవిధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో విద్యాశాఖలో రూ.398 నిర్ణీత వేతనంతో పనిచేసి రిటైర్ అయిన వారికి నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇస్తామని -హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి పెన్షనర్స్ డైరెక్టరేటును ఏర్పాటు చేసి డైరక్టర్ స్థాయి "అధికారిని నియమించడంతో పాటు హైదరాబాద్ నగరంలో పెన్షనర్ల భవనాన్ని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. మొదటి పే కమిషన్ ప్రతిపాదించినట్లు 20 ఏళ్ల సర్వీసుకు పూర్తి పెన్షన్ అందించడంతో పాటు పిఆర్సి, ఐఆర్ పెంపుదల చేయాలని తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉద్యోగ విరమణ చేసిన వారికి ప్రత్యేక ఇన్సెంటివ్ ఇచ్చి గుర్తింపునివ్వాలన్నారు. ముఖ్యంగా పెన్షనర్లకు సంబంధించి నగదు రహిత వైద్యం అందించడంతో పాటు వెల్ నెస్ సెంటర్లను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని వీరస్వామి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రామనోహర్, వరంగల్ జిల్లానాయకులు -తుమ్మా వీరయ్య, కె. సుధీర్ బాబు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, సంఘ బాధ్యులు మేరీ ఏసుపాదం, తాడిఅంజలి, పెదమళ్ల సత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, లక్ష్మి సుజాత, అన్నమ్మ, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి లో హైదరాబాద్ ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర విజేత: చిగురుమామిడి :** చిగురుమామిడి మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కూన సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 నుంచి 21వ తేది వరకు నార్సింగ్ లో ఓం కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న హైదరాబాద్ ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ను చిగురుమామిడి మండల ఎస్.ఐ ఆర్ సాయికృష్ణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, ప్రధాన కార్యదర్శి భూమన్న, కోశాధికారి మధుసూదన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు మంచికట్ల కనకయ్య ,బరిగెల సదానందం, పెనుకుల సురేష్,ప్రధాన కార్యదర్శి వ మ్యాదర అనిల్ కుమార్,కోశాధికారి మల్యాల వెంకటేష్, బోయిని సంపత్,పెండోట రఘునాథాచారి,మెరుగు శ్రీనివాస్,ముక్కెర శేషు, ఆంజనేయులు పాల్గొన్నారు

# వృత్తి శిక్షణ కోర్సు ల లో శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్షలు






**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** మందమర్రి ఏరియా లో సింగరేణి సేవ సమితి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృత్తి శిక్షణ కోర్సు ల లో శిక్షణ పొందిన మహిళలకు ఏరియా ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్ పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ అధ్యక్షతన మందమర్రి లో ని సి ఈ ఆర్ క్లబ్బులో ఉదయం 10:00 నుంచి 1.00 గంట వరకు 344 మంది టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్,బ్యూటీషియన్,మగ్గం వర్క్ కోర్సులకు రాత పరీక్షలు నిర్వహించడం జరిగింది. శిక్షణ తర్వాత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని ఇంకా అనేక కార్యక్రమాలను కూడా నూతనంగా చేపడుతుందని అన్నారు. మహిళలు, యువతులు,ఇట్టి అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి సంపాదించుకొని మీ కుటుంబాలకు మార్గదర్శకంగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సీనియర్ పి.ఓ శంకర్, జె.అనసూయ రీజినల్ ఆఫీసర్ ఖాది,విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ హైదరాబాద్ శివకుమార్, మందమర్రి సేవా సమితి ఫ్యాకల్టీ లు పాల్గొన్నారు.

# కాళోజీ చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు

### తెలుగు భాషా దినోత్సవ మూల కారకులు కాళోజీ
### అవాలతో అద్భుత కాళోజీ చిత్రం ఆవిష్కరణ




**అక్షర విజేత గజ్వేల్:** ప్రజాకవి పద్మవిభూషన్ కాళోజీ 111వ జయంతిని పురస్కరించుకుని కాళోజీ నారాయణరావు చిత్రాన్ని అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రించి మంగళవారం రోజు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుల భక్తిరత్న కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షలను రగిలించిన ప్రజాకవి కాళోజీ అన్నారు. అక్షర రూపం దాల్చిన ఓ సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అంటూ చైతన్యాన్ని చక్కగా చెప్పిన ప్రజాకవి కాళోజీ అన్నారు.పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలు మర్చిపోలేనివి అన్నారు.తెలుగు భాషా దినోత్సవ మూల కారకులు కాళోజి అన్నారు.

# ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



**అక్షర విజేత, మహాదేవపూర్ :** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.అంబటిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో అధికారికంగా పంచాయతీ సెక్రెటరీ రమేష్ జయంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను కొనియాడారు. పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో కార్యదర్శి రమేష్. కారోబార్ సతీష్ . సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మధురమైనది, ఆత్మీయమైనది తెలంగాణ భాష

### కాళోజి జయంతి సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి .



**అక్షర విజేత, ఏర్గట్ల:** తేనెకన్నా తీయనైనది తెలుగు భాష యని, అమ్మలాంటి ఆత్మీయతను చూపే భాష తెలంగాణ భాష అని ఏర్గట్ల మండల విద్యాధికారి ఆనందరావు తెలిపాడు. ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆనందరావు తెలంగాణ భాష గొప్పదని, ప్రతి ఒక్కరు తెలంగాణ భాషలో మాట్లాడడానికి ప్రయత్నం చేయాలని, ఇందులోనే కవితలు కథలు సాహిత్య ప్రక్రియలు విద్యార్థులు రాయాలని తెలిపాడు. కాళోజి నారాయణరావు అనేక అన్యాయాలు ఎదిరించి, తెలంగాణకు, తెలంగాణ భాషకు గొప్ప గౌరవం తీసుకువచ్చాడని ఈ సందర్భంగా తెలిపాడు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు తాడూరి గంగాధర్, ప్రవీణ్ శర్మ లు మాట్లాడుతూ ఈరోజు ఇంత చక్కగా మనం తెలంగాణ భాష నేర్చుకుంటున్నామంటే చదువుతున్నామంటే దానికి ప్రధాన కారణం కాళోజి నారాయణ గారి ఉద్యమ స్ఫూర్తి అని, తెలంగాణ భాషకు పితామహుడిగా వర్ణించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చిమ్మపుడి ఫౌండేషన్ వారి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, రాజ నరసయ్య, విజయ్, శ్రీనివాస్, రాజేందర్, గంగా మోహన్, నరేష్, ట్వింకిల్, సమిత, జ్యోతి పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన నలుగురికి జైలు శిక్షా, 10 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 14 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశాలమేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ మంగళవారం వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ మేడం ఎదుట హాజరుపరచగా 10 మందికి 12వేల జరిమానా విధించగా నలుగురికి జైలు శిక్ష విధించారని ఇన్ స్పెక్టర్ తెలిపారు. సయ్యద షాదుల (నాగారం), కోనేటి కృష్ణమూర్తి (ముదిరాజ్ వీధి నిజామాబాద్) వాఖరి బాబురావు (సతీష్ నగర్ సారంగాపూర్), అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష, జూన్ దాలే పరమేశ్వర్ (డైరీ ఫారం) అను వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు.

# జెండాగల్లీలో పేకాటరాయుళ్ల పట్టివేత

### నగదు స్వాధీనం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని జెండాగల్లిలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారని పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఆ ఇంటి పై దాడి చేసి పేకాట ఆడుతున్న 5 మంది పేకాటరాయుళ్లను పట్టుకొని వారి వద్ద నుండి 9,910 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు 4వ టౌన్ ఎస్ హెచ్ ఓ శ్రీకాంత్ తెలిపారు. నివాస ప్రాంతాల్లోగాని ఎక్కడైనా పేకాట ఆడితే చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# పశువుల నీటి తొట్లను పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

### త్రాగడానికి నీరు లేక గొంతు ఎండుతున్న మూగజీవాలు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** త్రాగడానికి నీరు లేక మూగజీవలకు గొంతు ఎండుతున్న ప్రభుత్వ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు అని దాద్ పల్లి రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పశువుల తొట్టిలు నిరుపయోగంగా ఉన్నాయి. ఒకచోట పశువుల తొట్టి పగిలిపోగా మరమ్మతులకు కూడా నోచుకోలేదు. గ్రామంలో రెండు నీటి తొట్టిలు వినియోగంలో లేకపోవడంతో గ్రామంలో ఉన్న మూగజీవాలకు తాగడానికి నీరు లేక పశువులు గొంతేండి పోతున్నాయి. పశువులకు కనీస అవసరమైన నీటి తొట్టెలు వినియోగంలో లేకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని గ్రామస్థులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని నీటి తొట్టెలను సిద్ధం చేయాల్సిందిగా కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం



**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండలం విద్యార్థులు చదువుతోపాటు కళలు, క్రీడా రంగాల్లోనూ రాణించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన కళా ఉత్సవం 2025-26 పోటీల్లో గణపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి జగదీశ్వర్ క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు సాధించేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు కోసరిసరిత, గణిత ఉపాధ్యాయుడు రాంబాబును అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్, హేమలత, దేవేందర్, ముస్తాఖ్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల తపస్ ఘనంగా సన్మానం



**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ ఊట్కూరు :** ఊట్కూర్ మండల కేంద్రంలోని ,మండల వనరుల కేంద్రం దగ్గర జిల్లా స్థాయిలో మరియు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులను తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ సమన్వయకర్త నర్సింగప్ప మండల అధ్యక్షులు కృష్ణ లు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఇలాంటి పవిత్రమైన వృత్తిలో ఉండటం అందరి పూర్వజన్మ సుకృతమని కొనియాడారు, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయడం జరగాలని చెప్పారు, అలా కృషి చేస్తున్నటువంటి కొంతమంది గొప్ప ఉపాధ్యాయులను ఈరోజు సన్మానించుకోవడం ఎంతో సంతోషదాయకమని చెప్తూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు అయిన అనురాధ జిహెచ్ఎం పులిమామిడి, నారాయణ ఎస్ఏ సోషల్ బాలికల పాఠశాల ఊట్కూర్, నాగేందర్ లోప్టే ఎస్ ఏ హిందీ బాలుర పాఠశాల ఊట్కూర్, రమేష్ ఎస్సే హిందీ జడ్పిహెచ్ఎస్ బిజ్వార్, ప్రతిభ జిపిఎస్ పుల్మామిడి ,ఎండి గౌస్ యుపిఎస్ పగిడిమర్రి మరియు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన జ్ఞానేశ్వరి బన్నేష్, పృథ్వీరాజ్, శిరీష, సుజాత, కల్పన ,విక్టర్ పాల్ ,భ్రమరాంబ, మునీరుద్దీన్, శశిరేఖ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో తపస్ కార్యదర్శి గోపాల్, జిల్లా మీడియా ఇంచార్జ్ కిరణ్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, ధనుంజయ, సంతోష్, నరసింహులు, శ్రీనివాస్, బాలు, శివరాజ్, శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి





**అక్షర విజేత మాసాయిపేట :** కొడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి గ్రామంలో నిన్న సాయంత్రం గ్యాస్ సిలిండర్ పేలడంతో ఒక ఇల్లు స్వల్పంగా ధ్వంసం కావడం జరిగింది. ఈ ఘటనలో బాధిత కుటుంబ సభ్యులను నేడు ప్రత్యక్షంగా కలసి పరామర్శించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి , వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రమాద సమయంలో ఎవరికీ ప్రాణనష్టం జరగకపోవడం సాంత్వనకరమని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

# పాము కాటుకు మహిళా మృతి



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో పాము కాటుకు గురై మహిళా మృతి చెందింది. చేగుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన శేషాని బాలమని 52 అనే మహిళ రోజు లాగానే తన కుమారులతోపాటు నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని విషపూరితమైన పాము కాటు వేసింది. వెంటనే అప్రమత్తమై దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించే లోపు మృతి చెందిందని తన కుమారుడు శేషాన్ని శరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాగజ్ నగర్ లో నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్స్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్ సిల్క్ చౌరస్తా వద్ద లక్షల వ్యయంతో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ఏడాది కూడా గడవకముందే మరమ్మతులకు గురయ్యాయని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ ఆరోపించారు. మున్సిపల్ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని, వారి నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తక్షణమే మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి తహసీల్దార్ పి.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజా మనిషి తన కవిత్వం లో స్వరాష్ట్రఆకాంక్షను రగిలించిన ప్రజా కవి శ కాళోజీ నారాయణరావు జయంతిని తెలుగుభాష దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నందున సందర్భంగా ఆ మహనీయుడి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# శశాంక్ ఎంక్లేవ్ లో ఘనంగా నవరాత్రు ఉత్సవాలు







## వివిఎస్ ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు..

## 201000 రూపాయలతో వేలంపాటలో గణనాధుని లడ్డు దక్కించుకున్న కంచర్ల ఆనంద్ కుమార్ దంపతులు..

**అక్షర విజేత,కీసర దమ్మైగూడ :** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శశాంక్ ఎన్క్లేవ్ కాలనీలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.దమ్మాయిగూడ, సెప్టెంబర్ 9, 2025 %-% దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని శశాంక్ ఎన్క్లేవ్ కాలనీలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా, ఆడంబరంగా నిర్వహించబడ్డాయి. 11 రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొని, మహా గణనాథుని సేవలో భక్తి శ్రద్ధలతో నిమగ్నమయ్యారు.ఉత్సవాల ముగింపు రోజున, కాలనీ వాసులందరూ ఎంతో ఉత్సాహంతో కార్యక్రమాల్లో భాగమయ్యారు. మహా లడ్డు వేలం ఈ ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ వేలంపాటలో శశాంక్ ఎన్క్లేవ్ కాలనీ వాసులైన కంచర్ల ఆనంద్ కుమార్ దంపతులు ?2,01,000తో లడ్డును చేజిక్కించుకున్నారు. ఈ వేలంపాటలో సహకరించిన కాలనీ వాసులందరికీ నిర్వాహక కమిటీ తరపున కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.లడ్డు వేలం ద్వారా ?2,01,000 సహకారం అందించి, మహా గణనాథుని ఆశీస్సులు పొందిన ఆనంద్ కుమార్ కుటుంబ సభ్యులు ఆరోగ్యం, అష్టైశ్వర్యాలతో ఆనందంగా, హాయిగా నూరేళ్లు జీవించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కమిటీ సభ్యులు మహా గణనాథుని వద్ద ప్రార్థిస్తూ, కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.11 రోజుల పాటు మహా గణనాథుని సేవలో నిమగ్నమై, కమిటీ సభ్యులకు సహకరించిన కాలనీ వాసులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.కాలనీ అధ్యక్షులు వి వి ఎస్ ఎస్ ప్రసాద్ , ఉపాధ్యక్షులు మల్లికార్జున రావు , ప్రధాన కార్యదర్శి గుదె లలిత్ కుమార్ , కోశాధికారి కళ్ళే శ్రీనాథ శర్మ , తోట నరేష్ పటేల్ , సహకార్యదర్శి పూర్ణచందర్ , కమిటీ సభ్యులు వెంకట చారి , కాలనీ పెద్దలు సుబ్బయ్య , వెంకటరామయ్య , శ్రీనివాసులు , పెంటా రెడ్డి , సతీష్ బాబు , మూర్తి , నారాయణ రెడ్డి , మహేశ్వర్ రెడ్డి , రాధాకృష్ణ , రాహుల్ , శ్రీ విద్యాసాగర్ రెడ్డి , ప్రతాప్ గౌడ్ మురళి గౌడ్ సురేష్ రవీందర్ రెడ్డ, రాజు , సుధాకర్ , సుబ్రహ్మణ్యం శర్మ , సోమయాజులు శర్మ , సుధీర్ శర్మ , శ్రీధర్ శర్మ , శశిధర్ , శ్రీ శ్రీధర్ రావు , శ్రీకాంత్ మరియు తదితరులు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల వివరాలు క్రింద విధంగా ఉన్నాయి: 27/08/2025 (బుధవారం): వినాయక ప్రతిష్ఠ28/08/2025 (గురువారం): శ్రీ రాజరాజేశ్వరి వారిచే కోలాట ప్రదర్శన 29/08/2025 (శుక్రవారం): శ్రీ సాయి జ్యోతి డాన్స్ అకాడమీ వారిచే నృత్య ప్రదర్శన. దాదాపు గా 40 మంది పిల్లలు కూచిపూడి నాట్య ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది. 30/08/2025 (శనివారం): సర్వవాహిని విద్యా మందిర్ వారి పిల్లల భక్తి పాటలు 31/08/2025 (ఆదివారం): అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, విష్ణు సహస్ర పారాయణశీ %01/09/2025 (సోమవారం): విష్ణు సహస్ర పారాయణ కొనసాగింపు, 02/09/2025 (మంగళవారం): కోలాట ప్రదర్శన03/09/2025 (బుధవారం): జైహింద్ బృందం వారిచే భజన మరియు ఉపన్యాసం.04/09/2025 (గురువారం): కుమారి సాహితి భక్తి లహరి మరియు భగవద్గీత పారాయణ05/09/2025 (శు క్రవారం): చిన్నపిల్లలకు ఆటలు, పోటీలు 06/09/2025 (శనివారం): ఉట్టి, బహుమతి ప్రధానం, మహా లడ్డు వేలం, శోభాయాత్ర, నిమజ్జనం మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.సహకరించిన కాలనీ వాసులందరికీ మరోసారి పేరుపేరునా కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# అనుమతులు నిల్... కన్స్ట్రక్షన్స్ ఫుల్









## 111జీవోలో అక్రమ కట్టడాలు
## కమ్మెట పంచాయతీ కార్యదర్శి విఫలం
## అక్రమ నిర్మాణాలపై చర్యలేవి.
## పత్రిక కథనాలకు స్పందించని మండల పంచాయతీ అధికారి
## ట్రిపుల్ వన్ లో వెలుస్తున్న రోజొక్క అక్రమ నిర్మాణం
## పిర్యాదు చేసిన చర్యలు శూన్యం
## నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్న పంచాయత్ రాజ్ అధికారులు

**అక్షరవిజేత, చేవెళ్ల:** 111 జీవో ప్రాంతంలో పలువురు భవనాలు కడుతున్నారు? ఎవరి అండ చూసుకుని వీరంతా రెచ్చిపోతున్నారు? హెచ్ఎండీఏ అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణాలు కడుతుంటే.. అధికారులేం చేస్తున్నారు? 111 జీవో ప్రాంతాల్లో అక్రమ నిర్మాణల్ని కడుతున్న విషయం అధికారులకు తెలియదా? తెలిసినా, తెలియనట్లు నటిస్తున్నారా? అక్రమ నిర్మాణాల్ని కూల్చివేయకుండా పంచాయతీరాజ్, హెచ్ఎండిఎ అధికారులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణానికి హెచ్ఎండిఏ నుండి ఇలాంటి అనుమతులు లేవని, నిర్మాణం ఆపాలంటూ గతంలోనే మూడు నోటీసులు ఇచ్చామని కమ్మెట పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఇచ్చిన నోటీసులు బేఖాతరు చేస్తూ అనుమతులు లేకుండానే దర్జాగా జి ప్లస్ త్రీ భవన నిర్మాణం చేపడుతూన్నారు. ఈ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్, జి ప్లస్ వన్ లో కమర్షియల్ షెటర్స్ నిర్మిస్తున్నారు. ఈ బిల్డింగ్ ఎనికెపల్లి ప్రధాన చౌరస్తాలో ఉండటంతో భారీగా అద్దె పర్పస్ కమర్షియల్ షెటర్లను నిర్మిస్తున్నారు. నిర్మాణాలకు గ్రామపంచాయతీ కార్యదర్శి అండ ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఎప్పుడో నోటీస్ ఇచ్చామని చెబుతున్న పంచాయతీ కార్యదర్శి మళ్లీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. కమ్మెట, ఎనికేపల్లి ట్రిబుల్ వన్ జీవోలోనే ఉన్నాయి. కమ్మెట గ్రామపంచాయతీ పరిధిలో నిత్యం అక్రమ నిర్మాణాల జోరుకొనసాగుతుంది. నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన పంచాయతీ కార్యదర్శి, మండలపంచాయతీ అధికారి, అక్రమ చర్యలపై చేతులేత్తేశారు. కమ్మెట రెవెన్యూపరిధిలోని ట్రిపుల్ వన్ జీవోలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై వార్త పత్రికలలో కథనాలు వెలువడుతున్న పంచాయతీరాజ్ అధికారులు స్పందించడం లేదు. గతంలో జరిగిన నిర్మాణాలు పక్కన పెడితే, ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న బహుళ అంతస్తుల కమర్శియల్ అక్రమ నిర్మాణాలపై ఇసుమంత చర్యలు చేపట్టలేదు. అక్రమ నిర్మాణాలకు అధికారులే ఊతమిస్తున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. అధికారులే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శి గతంలో ఎప్పుడో నోటిసులు ఇచ్చినవే తప్పితే మళ్లీ అటువైపు తొంగి చూసిన దాఖలాలు లేవు. కమ్మెట పంచాయతీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారులు ఫెయిల్యూర్ అయ్యారు.కమ్మెట పరిధిలో ట్రిపుల్ వన్ జీవోలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు నిస్సహాయత తీరుపై విమర్శలకు దారితీస్తుంది. మండల ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు

## బైక్‌ను ఢీ.. వ్యక్తి గాయాలు ..
## రాందాస్ చౌరస్తా లో ఘటన





**అక్షర విజేత మెదక్ :** మెదక్ ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణానికి చెందిన రైతు పెంటయ్య పర్టిలైజర్ షాప్ కు వెళ్లి మోపెడ్ వాహనంపై తిరిగి వస్తుండగా రాందాస్ చౌరస్తా వద్ద వెనుక నుంచి వేగంగా, అజాగ్రత్తగా దూసుకువచ్చిన మెదక్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీ కొట్టింది. దాంతో పెంటయ్యకు గాయాలయ్యాయి. అంతేకాకుండా గాయపడిన వ్యక్తి పట్ల ఆర్టీసీ డ్రైవర్ స్వామి దురుసుగా ప్రవర్తించాడు.. ఇది గమనించిన స్థానికులు డ్రైవర్ ను మందలించారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. పోలీస్ స్టేషన్ తరలించారు..

# కాగజ్ నగర్లో వీధికుక్కల స్వైర విహారం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో వీధికుక్కల బెడద తీవ్రమైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో పదుల సంఖ్యలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ భయాందోళనలు సృష్టిస్తున్నాయి. చిన్న పిల్లలను బయటకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరా మహిళా పాల ఉత్పత్తి దారుల సభ్యుల పనితీరుపై భవిష్యత్తు ఆధారపడి ఉంద





**అక్షర విజేత :** పరకాల ప్రతినిధి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పరకాల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు నిర్వహించిన ఇందిరా మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఈసి సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని వేల మంది భవిష్యత్ డైరీ నిర్వహకులైన మీపై ఆధారపడి ఉందని, ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.21 మంది సభ్యుల పనితీరుపై భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు.పాల సేకరణ నుండి పాల అమ్మకం వరకు మహిళలతో నడుస్తుంది అన్నారు. ముల్కనూరు మహిళా డైరీ స్ఫూర్తితో ముందుకెళ్దామని,15వ తేదీన గీసుకొండ మండల కేంద్రంలో సంగెం, గీసుగొండ,15,16,17వ డివిజన్ లు,16వ తేదీన పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నడికూడ, పరకాల, ఆత్మకూరు,దామెర మండలాల ప్రాథమిక మహిళా సహకార సభ్యులకు మహిళా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. పశువుల కొనుగోలుకు సబ్సిడీతో కూడిన రుణాలు ఎస్సీ,ఎస్టీ,బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందిస్తామన్నారు.ప్రతి పాల ఉత్పత్తి రైతును ఆదుకోవడం కోసం బ్యాంకు తో లింకేజీ చేస్తామన్నారు.మహిళల అభివృద్ధి,పాల ఉత్పత్తిదారుల బలోపేతం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. పాల ఉత్పత్తిదారుల కోసం అవసరమైన సహాయం,పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఏ అధికారులు, డి సి ఓ, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**అక్షరవిజేత,టేక్మాల్ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోటంగారి యాదమ్మ శంకరయ్య గారీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని వక్తల ఉపన్యాసాలు విద్యార్థుల ఆట పాటల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యావృత్తి ఉన్నతమైనదని వారు కొనియాడారు.భావిభారత పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు సన్మానించడం అనేది మన భారతీయ సాంప్రదాయమని అన్నారు.గత సంవత్సరం పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 100% ఉత్తీర్ణత రావడం వెనుక ఉపాధ్యాయుల కృషి కూడా ఉందని అన్నారు.గడచిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక మార్కులతో పాఠశాలను జిల్లా స్థాయిలో వచ్చే విధంగా మరోసారి కృషి చేయాలని అందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పూర్తిగా సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ సుజాత మాట్లాడుతూ.. బొడ్మట్ పల్లి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గ్రామ ప్రజలకు గురువుల పట్ల అభిమానం




గౌరవం ఉండడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో గ్రామ ప్రజల సహకారం పాఠశాలపై ఉండాలని వారు కోరారు. ఉపాధ్యాయులంతా సమిష్టి కృషితో మరోసారి 100% రిజల్ట్ తేవడమే కాకుండా జిల్లాస్థాయిలో తేవాలని వారు కోరారు. ఉపాధ్యాయుల కృషికి ప్రతిఫలం దక్కిందని భావించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు శాలువా మెమొంటోతో గ్రామ పెద్దలు



సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అల్లాదుర్గం మండల ఎంఈఓ ధనుంజయ గౌడ్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న ఉపాధ్యాయులు కృష్ణ, లత , అశోక్, నాగరాణి, దశరథ్, మౌలానా పిఆర్టియు మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు తలారి రాందాస్, గ్రామ పెద్దలు పట్లోళ్ల నర్సప్ప,ముద్దాపురం వీరప్ప, ఘటంగారి ఈశ్వరప్ప, కళాలి నాగరాజుగౌడ్, కోలపల్లి శ్రీనివాస్, కలాలి సంతోష్ గౌడ్, కంకర చెన్నయ్య, కళాలి భూపాల్ గౌడ్, ముద్దాపురం నాగప్ప, దానం పల్లి పోచయ్య, కోలపల్లి అనిల్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో భిక్షాటన






**అక్షర విజేత, చేవెళ్ల :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగరశాఖ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమంనిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు .ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులు డిగ్రీ తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి సర్టిఫికెట్ ఎంతో అవసరం కానీ కళాశాలల చుట్టూ తిరుగుతూ ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు, ఓవైపు రాష్ట్రంలో రైతులకు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటే విద్యార్థులకు స్కాలర్షిప్స్ రాక వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు స్కాలర్షిప్లు,ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తానని మాయమాటలు చెప్పి ఇప్పుడు గద్దెక్కినంక విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఇకనైనా విద్యార్థుల మీద మీ నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ మరో తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నగర కార్యదర్శి హారిక,శ్రావణి ,మానస, హారిక, భరత్ ,శివ, ప్రణవ్ వివేకానంద, హరికృష్ణ, హరికృష్ణ ప్రశాంత్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు

## ఎల్ ఆర్ ఎస్ క్లియర్ చేయడానికి 10 లక్ష డిమాండ్

నాలుగు లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ టిపిఎస్

నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి మనిహారీక





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయం లో ఏసీబీ అధికారులు దాడులు చేస్తుండగా నాలుగు లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి మనిహారీక పట్టుబడ్డారు. దాడులు చేస్తుండగా నాలుగు లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ టౌన్ ప్లానింగ్ అధికారి మనిహారీక మంచిరేవుల లోని ఒక వెంచర్ లో వినోద్ అనే వ్యక్తి చెందిన ప్లాట్ ఎల్ ఆర్ ఎస్ క్లియర్ చేయడానికి 10 లక్ష డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మధ్యాహ్నం సమయంలో. నాలుగు లక్షలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డరు. ఏసీబీ డి ఎస్ పి శ్రీధర్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి ఇంకా పూర్తి వరకు తెలియాల్సి ఉంది.

## మండలస్థాయి క్రీడ పోటీలు ప్రారంభం





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం తాటిపెల్లి గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో మంగళవారం మండల పాఠశాలల క్రీడా పోటీలు ఎంఈఓ జయ నరసింహారావు ప్రారంభించారు.మంగళవారం అండర్ 14 విభాగంలో బాలికల క్రీడా పోటీలు నిర్వహించారు. మండల ఎంఈఓ నరసింహారావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి,క్రమశిక్షణకి,వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయని తెలిపారు. కార్యక్రమంలో టిఎస్ఆర్ఈఎస్ ప్రిన్సిపాల్ మానస,మండలం లోని పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన..భట్టి విక్రమార్క



**అక్షర విజేత ఎర్రుపాలెం :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, విద్యుత్తు ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో ఎర్రుపాలెంమండలానికి రూ.4 కోట్లు మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం మండల పర్యటనలో భాగంగా వివిధ గ్రామాలకు మంజూరైన కీలకమైన ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత మండల కేంద్రమైన ఎస్సీ కాలనీ 45 లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన చేసి, అనంతరం పెద్ద గోపవరం 85 లక్షలు,అంగన్వాడి కేంద్రం 12 లక్షలకు నూతన భవన శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా బుచ్చిరెడ్డి పాలెం గ్రామంలో 40 లక్షలు, భీమవరం విద్యానగరంలో 25 లక్షల జిపి బిల్డింగ్కు శంకుస్థాపన చేశారు. అనంతర మాట్లాడుతూ మండలాన్ని దిశా దశ రూపురేఖలను మార్చి అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## మినీ లారీ ఢీకొని దంపతులు మృతి





**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామ సమీపాన గల చెరువు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగళవారం మినీ లారీ ఢీకొని ఇద్దరు దంపతులు మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన దామినేని శ్రీనివాసరావు రజినీలుగా గుర్తించారు. వీరు ఒక దైవ కార్యక్రమానికి వెళుతూ ప్రమాదానికి గురైనట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియల్సి ఉంది

## మధురమైనది,ఆత్మీయమైనది తెలంగాణ భాష

కాళోజి జయంతి సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి



**అక్షర విజేత, ఏర్గట్ల :** తేనెకంటే తీయనైనది తెలుగు భాష యని, అమ్మలాంటి ఆత్మీయతను చూపే భాష తెలంగాణ భాష అని ఏర్గట్ల మండల విద్యాధికారి ఆనందరావు తెలిపాడు. ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆనందరావు తెలంగాణ భాష గొప్పదని, ప్రతి ఒక్కరు తెలంగాణ భాషలో మాట్లాడడానికి ప్రయత్నం చేయాలని, ఇందులోనే కవితలు కథలు సాహిత్య ప్రక్రియలు విద్యార్థులు రాయాలని తెలిపాడు. కాళోజి నారాయణరావు అనేక అన్యాయాలు ఎదిరించి, తెలంగాణకు, తెలంగాణ భాషకు గొప్ప గౌరవం తీసుకువచ్చాడని ఈ సందర్భంగా తెలిపాడు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు తాడూరి గంగాధర్, ప్రవీణ్ శర్మ లు మాట్లాడుతూ ఈరోజు ఇంత చక్కగా మనం తెలంగాణ భాష నేర్చుకుంటున్నామంటే చదువుతున్నామంటే దానికి ప్రధాన కారణం కాళోజి నారాయణ గారి ఉద్యమ స్ఫూర్తి అని, తెలంగాణ భాషకు పితామహుడిగా వర్ణించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చిమ్మపుడి ఫౌండేషన్ వారి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, రాజ నరసయ్య, విజయ్, శ్రీనివాస్, రాజేందర్, గంగా మోహన్, నరేష్, ట్వింకిల్, సమిత, జ్యోతి పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం



పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న ఆదం సంతోష్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఈ నెల 19న రవీంద్రభారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు కోరారు. మంగళవారం సికింద్రాబాద్ లోని ఆదం సంతోష్ కార్యాలయంలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ మహాసభల పోస్టర్ ను, దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు మాట్లాడుతూ... గత పది ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 19న రవీంద్ర భారతిలో జరిగే రాష్ట్ర 10వ మహాసభలను నిర్వహిస్తున్నమని, రాష్ట్రంలో ఉన్న దళిత జర్నలిస్టులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, కార్యవర్గ సభ్యులు యాదగిరి, రఘురాజు, శ్రీకాంత్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాయత్ సమాజం నూతన అధ్యక్షునికి సన్మానం

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్



**అక్షరవిజేత,టేక్మాల్ :** లింగాయత్ సమాజం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఉప్పు వినోద్ కుమార్ కు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్ శుభాకాంక్షలు తెలిపారు.టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామ లింగాయత్ సమాజం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉప్పు వినోద్,ఉపాధ్యక్షులు గా పట్లోళ్ల సాయి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి గా ముద్దాపురం నాగప్ప లను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్ ,ఆకులపల్లి పాపయ్య మాజీ సర్పంచ్ టేక్మాల్ శాలువతో వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో బొడ్మట్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శంకరప్ప,భూపాల్ తదితరులు పాల్గొన్నారు..

## కాగజ్ నగర్లో యూరియా కోసం రైతుల ఆందోళన





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ భట్టుపెల్లి చౌరస్తాలో మంగళవారం, యూరియా బస్తాలు ఇవ్వకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై ధర్నా చేశారు. అధికారులు పట్టించుకోవడం లేదని, టోకెన్ ఇచ్చినా బస్తాలు అందలేదని, అవి దింగతనంగా అమ్ముతున్నారని రైతులు ఆరోపించారు. యూరియా లేక పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కారణంగా ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.

## ఘనంగా కాళోజీ జయంతి




**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధ్యాయుల సమావేశంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్ కిశోర్ కుమార్ మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని ఘనంగా నివాళి అర్పించి వారి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ తెలంగాణ భాషా దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసి, విద్యార్థులలో తెలంగాణ యాసను,నైపుణ్యాలను పెంపొందించాలన్నారు ఈ కార్యక్రమంలో దండు శేఖర్, వి రామకృష్ణ, యన్ శివరాజ్, సూర్యకాంత్, ఈరన్న, శ్రీనివాస్, రవి కుమార్, ఖాసీంఅలీ, గంగాధర్, హన్మదాస్, మోహన్, వినోద్, కల్యాణి, అనిత, అమృత, స్వాతి, పద్మావతమ్మ, జ్యోతి, శోభారాణి, అమీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సమాజాన్ని జాగృతం చేసిన కవి కాళోజీ నారాయణరావు

గురుకుల పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం,కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు.

ప్రిన్సిపాల్ మాలతి,వైస్ ప్రిన్సిపాల్ ప్రణిత.



**అక్షర విజేత, చేవెళ్ల :** తన రచనలతో సమాజాన్ని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి కాళోజీ నారాయణరావు అని అన్నారు ప్రిన్సిపాల్ మాలతి,వైస్ ప్రిన్సిపాల్ ప్రణిత.మంగళవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం తోలు కట్ట వద్ద ఉన్న బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ మాలతి ఆధ్వర్యంలో ప్రజాకవి,పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 111వ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు వైస్ ప్రిన్సిపాల్ ప్రణిత,ఉపాధ్యాయునీలు,విద్యార్థినీలతో కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి,సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అన్నారు.తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని,ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు.ఈ జయంతి కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు, విద్యార్థినీలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు



**అక్షర విజేత,చొప్పదండి :** చొప్పదండి మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో కాలోజి నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు కాలోజి నారాయణరావు ప్రజాకవి అని తెలంగాణ భాష యాస తెలిసిన కవి అని ఆయన తల్లి రమాబాయి కర్ణాటక రాష్ట్రానికి చెందినదని తండ్రి రామారావు మహారాష్ట్రకు చెందిన వాడని కాళోజి నారాయణరావు కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలోని రెట్టిహల్లి గ్రామంలో 1914 సంవత్సరంలో సెప్టెంబర్ 9న జన్మించారని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఎంతో కృషి చేశారని తన కలం ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్యపరిచారని నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి అనేకమార్లు జైలుకు వెళ్లారని తెలంగాణ రచయితల సంఘ సభ్యునిగా కొనసాగారని కాళోజి నారాయణరావు కుటుంబం వలస రీత్యా తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలోని మడికొండ గ్రామంలో స్థిరపడ్డారని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఎంతో కృషి చేశారని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విద్యాసాగర్ రావు సీనియర్ ఉపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ గట్టు శ్రీవాణి సముద్రాల అంజయ్య మాధవరపు శారద బండపల్లి మల్లికార్జున్ ఉమాదేవి జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ సి ఆర్ పి లు సురేందర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

అక్షర విజేత

బుధవారం-10-సెప్టెంబర్- 2025

# ఆదర్శ కాలనీగా సీతారామపురం

పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత

కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి





**అక్షర విజేత పటాన్చెరు :** పటాన్చెరు డివిజన్ పరిధిలోని సీతారామపురం కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల కాలనీలో తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీ ప్రజలు ఎమ్మెల్యే జిఎంఆర్ కు విజ్ఞాపన పత్రం అందించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం బల్దియ అధికారులతో కలసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సీతారామపురం కాలనీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధికి వెంటనే చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ సురేష్ ను ఆదేశించారు. పైన పేర్కొన్న అభివృద్ధి పనులన్నింటినీ నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. లో వోల్టేజి సమస్య ఎదురు కాకుండా వెంటనే నూతన ట్రాన్స్ఫార్మర్లు బిగించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే దానికి సార్థకత చేకూరుతుందని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం, ప్రతినిధులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# భూవివాదం నేపథ్యంలో మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



**అక్షర విజేత, ఏర్గట్ల:** మండలంలోని తడ్ పాకల్ గ్రామానికి చెందిన ఉత్కం స్వామి గౌడ్ (61) అనే గీతా కార్మికుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డని ఎస్.ఐ రాజేశ్వర్ తెలిపారు. గత కొంతకాలంగా మృతుడికి చెందిన భూమి విషయంలో కోర్టులో కేసు కొనసాగుతుండగ ఆవేదన చెంది మనస్తాపంతో ఈ నెల8న రాత్రి ఇంట్లో నుండి బయటకి వెళ్లగా కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఆచూకీ కోసం వెతకగా గోదావరి నది సమీపంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు అయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పడాల రాజేశ్వర్ తెలిపారు.

# హెూంగార్డు బెదిరింపులు . . . ఆత్మహత్యాత్నం చేసిన బాధితుడు



**అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :** తన ఇంటికి సంబంధించిన భూమిని కబ్జాకు యత్నించడమే కాకుండా హెూంగార్డు బెదిరింపులకు దిగడంతో బాధితుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ సంఘటనపై బాధితుడి కుటుంబం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. జిల్లా కలెక్టర్ నిజామాబాద్ ఏసీపీకి విచారణకు ఆదేశించారు. నగరంలోని 4వ టౌన్ పరిధిలోని ఎల్లమ్మగుట్టకు చెందిన దర్బాస్తు బాబురావు 30 ?ఏళ్ళ క్రితం ఇళ్ళును కొనుగోలు చేశాడు. అక్కడ స్థానికంగా ఇటీవల హెూంగార్డు ఒకరు ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేశారు. రెండు ఇళ్ళ మధ్య ఉండాల్సిన పొత్తుల సందులో నిర్మాణానికి ఉపక్రమించాడు. ఈ విషయంలో బాబురావు ఇంటి గోడుకు మేకులు కొట్టి పనులు చేపట్టడంతో ఆయన ఇంటి గోడకు పగుళ్ళు ఏర్పడ్డాయి. దీన్ని ప్రశ్నించిన బాబురావును ఆయన కుటుంబ సభ్యులను హెూంగార్డు బెదిరింపులకు పాల్పడ్డాడు. ఆపై తననే కులం పేరుతో దూషించారని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు బాబురావు ఇంటికి చేరుకుని న్యాయపరంగా భూమి హెూంగార్డుకే చెందుతుందని అందులో జోక్యం చేసుకోవద్దని తేల్చి చెప్పారు. దానితో బాధితుడు బాబురావు ఇంట్లో బలవన్మరణానికి యత్నించడంతో గమనించిన కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. ఈ విషయంపై బాధితుడు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై విచారణ జరుపాలని నిజామాబాద్ ఏసీపీకి ఆదేశించారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ.



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఈ నెల 19న రవీంద్రభారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు కోరారు. మంగళవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ నివాసంలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ మహాసభల పోస్టర్ ను దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు మాట్లాడుతూ... గత పది ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 19న రవీంద్ర భారతిలో జరిగే రాష్ట్ర 10వ మహాసభలను నిర్వహిస్తున్నమని, రాష్ట్రంలో ఉన్న దళిత జర్నలిస్టులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, కార్యవర్గ సభ్యులు యాదగిరి, రఘురాజు, శ్రీకాంత్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయినిగుడా శివారులో కారు బైక్ ఢీ ఒకరు మృతి ఇద్దరికి గాయాలు







**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల పరిధిలోని రాయనిగూడెం శివారులో కార్ డీకొని ఒక వ్యక్తి మృతి ఇద్దరికీ గాయాలు, గరిడేపల్లి ఎస్ ఐ చలి కంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం చింతలపాలెం మండలం, యర్రకుంట తండా గ్రామానికి చెందిన భూక్యా కృష్ణ తన తండ్రి బాధ్య, అత్త కమిలి తన యొక్క AP24 8329 నెంబర్ గల ఫ్యాషన్ ప్రొ మోటార్ సైకల్ పై అవంతి పురం సంతకు గొర్రె పోటెల్లను కొనుటకు వెళ్లి, బేరం కుదరక తిరిగి హుజూర్ నగర్ మీదుగా సొంత గ్రామానికి వస్తుండగా సమయం అందాజా మధ్యాహ్నం 02-30 గంటల సమయంలో రాయినిగూడెం గ్రామ శివారులోకి రాగానే హుజూర్ నగర్ నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్నా %ుూా09ూఖ%0717 నెంబర్ గల కారు డ్రైవరు కుమ్మరి కుంట్ల ప్రణయ్ అతివేగంగా, అజాగ్రత్తగా మరియు నిర్లక్షంగా నడుపుకుంటు వచ్చి, కృష్ణ మోటార్ సైకల్ కు టక్కర్ ఇవ్వగా ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో భూక్యా భాద్య (60 సం.రాలు) చనిపోగా, గాయపడిన కృష్ణ, కమిలినీ మెరుగైన చికిత్స నిమిత్త కోదాడ తరలించినాము అని మృతుని భార్య భూక్యా తిర్పి పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చలి కంటి నరేష్ తెలిపారు

# తెలంగాణ ప్రజల ఉద్యమ ప్రతిధ్వని కాళోజి

గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సునీత

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు కొనియాడబడతాడని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సునీత అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సునీత విద్యార్థినులు, అధ్యాపకులతో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సునీత మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు సెప్టెంబరు 9, 1914 జన్మించి, నవంబరు 13, 2002న మరణించారన్నారు. కాళోజి తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడన్నారు. ఆయన రాజకీయ, సాంఘిక చైతన్యాల సమాహారం అన్నారు. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు కాళోజి అన్నారు. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా తన కలం ఎత్తి ప్రజాకవిగా చరిత్రలో మిగిలిపోయాడన్నారు. కాళోజి తెలంగాణ యాసకి చేసినటువంటి కృషి అభినందనీయమన్నారు. 1992లో కాళోజి భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడని కొనియాడారు. కాళోజీ నారాయణరావు 100వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి ఆయనను గౌరవించిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు విద్యార్థినులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కవిత్వ, ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగ అధ్యాపకులు ఉషారాణి, లీల, రజిత, కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పాముకాటు గురై మహిళా మృతి





**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధి లోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన శీలం సంధ్యారాణి ( 40) ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో తన ఇంటి ముందు నుంచి బయటకు నడుచుకుంటూ వెళుతున్న తరుణంలో పాము కాటుకు గురవ్వగ తక్షణమే వైద్యం కోసం ఆసుపత్రికి తరలిస్తున్న సందర్భంలో మార్గమాధ్యమున ప్రాణాలు కోల్పోయినట్లు భర్త శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆమెకు భర్త, అమ్మాయి, అబ్బాయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

# ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అందుబాటులోకి డే కేర్ క్యాన్సర్ సెంటర్






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డే - కేర్ క్యాన్సర్ సెంటర్ సేవలు మంగళవారం నుండి అందుబాటులోకి వచ్చాయి. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం జూమ్ సమావేశం ద్వారా వర్చువల్‌గా డీకేర్ క్యాన్సర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సెంటర్ ఏర్పాటు లక్ష్యం క్యాన్సర్ రోగులకు పగటి సమయంలోనే చికిత్స అందించడం. ఇప్పటివరకు ఎంజెఎన్‌జె ఆసుపత్రిలో మొదటి డోస్ చికిత్స పొందిన రోగులు ఇకపై రెండో డోస్ నుండి నిజామాబాద్‌లోని డే కేర్ సెంటర్‌లోనే చికిత్స పొందవచ్చన్నారు. దీని ద్వారా నిజామాబాద్ పరిసర ప్రాంతాల రోగులకు పెద్ద ఎత్తున ఉపయోగం ఉంటుందన్నారు. హైదరాబాద్ కు ప్రయాణం చేయాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే సమయానికి చికిత్స పొందే అవకాశం లభిస్తుందని ఆసుపత్రి పర్యవేక్షకులు శ్రీనివాస్ తెలిపారు. క్యాన్సర్ చికిత్సకు అవసరమైన మందులు డే కేర్ క్యాన్సర్ సెంటర్‌లో సరఫరా చేయబడి అందుబాటులో ఉన్నాయన్నారు.

# ప్రకృతి మిత్రుడిగా నిలిచిన ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ట్రాఫిక్ పోలీసులు ప్రకృతి మిత్రులుగా పనిచేస్తున్నారు. మరో చెట్టుకు కొత్త జీవంపోసినట్లు ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోస్టాఫీస్ నుండి సేఫ్ ఎక్స్‌ప్రెస్ వరకు రోడ్డు పై ఉన్నా తుమ్మ చెట్టును మరోచోటికి తరలించారు. వాహన రాకపోకలకు ఆటంకంగా మారడంతో ప్రయాణికులకు ఇబ్బంది గా మారిందని వెల్లడించారు. దీనితో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ చెట్టును పునఃస్థాపన బాపూజి నగర్ వైపు వెళ్లే రోడ్డుకు దగ్గరలో నాటినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ సిబ్బంది సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-%×% నార్త్‌జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు, బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అదనపు ఇన్‌స్పెక్టర్ జి. జానకీ రామ్, బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ పి. విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపి అర్వింద్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తన ఓటు హక్కును వినియొగించుకున్నారు. పార్లమెంట్ లో మంగళవారం జరిగిన పోలింగ్ ప్రక్రియల మంగళవారం ఎంపి అరవింద్ ఓటు వేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి





డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సిఎం

**అక్షర విజేత మధిర:-** గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్కమల్లు మంగళవారం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో 45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, పెద్ద గోపవరం గ్రామంలో 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, పెద్ద గోపవరం గ్రామం ఎస్సీ కాలనీలో 85 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బుచ్చిరెడ్డి పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో 40 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బనిగండ్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలో కోటి 75 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, అయ్య వారిగూడెం ఎస్సీ కాలనీలో 55 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భీమవరం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. డిప్యూటీ సీఎం పర్యటనకు గ్రామాల్లో జనం తరలివచ్చి డప్పు చప్పులు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో డిప్యూటీ సీఎంపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. మధిర నియోజకవర్గం ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని, శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి ఆధునిక మౌళిక వసతులను పూర్తి స్థాయిలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని, నియోజకవర్గ ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం సమీక్ష మధ్యాహ్నం బనిగండ్లపాడులో భోజన విరామం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి రెవిన్యూ, ఫారెస్ట్, పంచాయతీ రాజ్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పర్యాటకశాఖ అధికారులతో నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వాటి పూర్తికి అధికారులు చేపట్టాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో



చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఇనిద్రమ్మ చెరువును పరిశీలించిన డిప్యూటీ సీఎం ఎర్రుపాలెం మండలంలో మామునూరు గ్రామ పరిధిలోని ఇనిద్రమ్మ చెరువును డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రత్యేకంగా ట్రాక్టర్ పై వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, డీపీఓ ఆశాలత, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఎం. ఉషా శారద, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్లపై ప్రజావ్యతిరేకత

## అక్రమార్జనే ధ్యేయంగా ఐదేళ్ల పాలన

## మరోసారి పోటీకి సిద్ధమవుతున్న మాజీలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలతో గెలుపొందిన మాజీ కార్పొరేటర్లపై ప్రజలలో పూర్తి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నిజామాబాద్ కార్పొరేషన్ లో ప్రధాన రాజకీయ పార్టీల మాజీ కార్పొరేటర్లు మరోసారి పోటీకి సిద్ధమవుతున్నారు. ఎలాగైనా టిక్కెట్లు సాధించేందుకు పార్టీ నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. నిజామాబాద్ లోని 60 డివిజన్ల కార్పొరేటర్లలో మెజారిటీ కార్పొరేటర్లపై అవినీతి, భూకబ్జాలతోపాటు సెటిల్మెంట్లు తదితర అక్రమ వ్యవహారాలతో ప్రజల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన మాజీ కార్పొరేటర్లు నగరంలో నూతన ఇంటి నిర్మాణాలకు, భారీగా వసూళ్లకు పాల్పడినట్లు అప్పట్లో స్థానికంగా విమర్శలు వ్యక్తమయ్యాయి. ప్రజా సమస్యలను పక్కనబెట్టి సొంత ప్రయోజనాలకే పాటుపడుతున్నారన్న అపవాదును మూటగట్టుకున్నారు. అదేవిధంగా నగరంలోని ప్రధాన కాలనీల్లో ఖాళీ స్థలాలను కబ్జా చేసి, అనధికార అనుమతులతో నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. నగర కార్పొరేషన్లో చాలా మంది కార్పొరేటర్లు పార్టీలు మారి తమ ఉనికిని కోల్పోయారు. సొంత పార్టీ నుంచి గెలిచినా ధన దాహంతో అప్పటి అధికార పార్టీలో చేరి అందిన కాడికి దండుకున్నారు. బిజెపి నుంచి మెజారిటీ కార్పొరేటర్లు అప్పటి టిఆర్ ఎస్ ప్రభుత్వంలో చేరడం సంచలనం కలిగించింది. 2019లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి 28 స్థానాల్లో గెలుపొందగా టిఆర్ఎస్ 13, ఎంఐఎం 16, కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు స్థానాల్లో గెలుపొందగా ఒక్కరు ఇండిపెండెంట్ గా గెలుపొందారు. బిజెపి పార్టీకి అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదు. దీంతో అధికార బిఆర్ఎస్ పార్టీ ఎంఐఎం మద్దతుతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని డిప్యూటీ మేయర్ పదవిని ఎంఐఎంకు వదిలివేసింది. ఆ తర్వాత బిజెపి నుంచి 13 మంది కార్పొరేటర్లు బిఆర్ఎస్ లో చేరడంపట్ల వారిపై తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమైంది. భారీగా ముడుపులు పుచ్చుకుని భిఆర్ఎస్ లో చేరారని అప్పట్లో పుకార్లు శికార్లు చేశాయి. ఆ తర్వాత ఆ పార్టీ పనితీరు నచ్చని కొందరుతిరిగి బిజెపిలో చేరి మరోసారి పోటీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వారిపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉండడంతో టిక్కెట్లు వారికి వస్తాయా లేవా అనే సందిగ్ధత పరిస్థితి ఏర్పడింది. అప్పట్లో పోటీచేసి గెలుపొందామని, తమకు మరోసారి అవకాశం ఇస్తే గెలిచి తీరుతామని కోర్ కమిటీ వద్ద తమ ప్రతిపాదనలు ఉంచినట్లు తెలుస్తోంది. అయితే ఈసారి వారికి టిక్కట్లు ఇస్తే గెలిచే అవకాశాలు తక్కువగా ఉండడంతో కొత్తవారికి అవకాశం ఇచ్చే దిశగా పార్టీ లో చర్చ సాగుతోంది. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా రెండు పర్యాయాలు భారీ మెజారిటీతో గెలుపొందిన అరవింద్ ధర్మపురి పార్టీని పటిష్టం చేసేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా నగర మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకుపావులు కదుపుతున్న అరవింద్ ధర్మపురి గెలుపు గుర్రాలవైపే చూస్తారన్న అభిప్రాయాలు వ్యక్తమమవుతున్నాయి. మాజీ కార్పొరేటర్ల తీరుతో గతంలో పార్టీ పరువు బజారున పడడంతో పాటు గతంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు మాజీ కార్పొరేటర్లపై విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మాజీ కార్పొరేటర్లకు ఒకరిద్దరికి తప్ప మిగతా వారికి టిక్కెట్లు వచ్చే అవకాశాలు లేవన్నది పార్టీలో చర్చ జరుగుతోంది. అయితే తమకు ఎలాగైనా పార్టీ టిక్కెట్ సాధించాలనేఉద్దేశంతో ఎంపి అరవింద్ ,అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ చుట్టూ ఇప్పటినుండే




చక్కర్లు కొడుతున్నారు. అదేవిధంగా నగర పాలక సంస్థలో పాగావేసేందుకు ఈసారి ఎంఐఎం పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. గత కార్పొరేషన్లో కేవలం రెండు సీట్లకే పరిమితమైన అధికార కాంగ్రెస్ పార్టీ ఈసారి జెండా ఎగుర వేసేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. అయితే ఎంఐఎం లోనూ మాజీ కార్పొరేటర్లపై స్థానికంగా ప్రజావ్యతిరేకత ఆ పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని పార్టీ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో బిఆర్ ఎస్ పార్టీ కేవలం 13 సీట్లకే పరిమతమైనా ఎంఐఎం మద్దతుతో అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. అయితే బిఆర్ఎస్ పార్టీ నగర మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న తర్వాత దండు నీతూ కిరణ్ మేయర్ గా ఎన్నికకాగా ఆమె ఐదేళ్లపాటు కొనసాగినప్పటికీ ఆమె భర్త ద్వారా అనేక అవినీతి ఆరోపనలు వెల్లువెత్తాయి. మేయర్ భర్తపై భూ కబ్జా ఆరోపనలతో పాటు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలలో భారీ అవినీతి పాల్పడినట్లు విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈసారి బిఆర్ఎస్ పార్టీకి కార్పొరేషన్లో గెలుపు అవకాశాలు లేనట్టలేనని పలువురు చర్చించుకుంటున్నారు.

# గరిడేపల్లి ఎంఈఓ శత్రు నాయక్ కి ఘన సన్మానం




**అక్షర విజేత గరిడేపల్లి :** మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో జిల్లాపరిషత్ఉన్నత పాఠశాలలో అన్ని సంఘూల ఆధ్వర్యం లోరాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నిక కాబడిన మండల విద్యాధికారి పానుగోతు చత్రూ నాయక్ కి ఘనంగా సన్మానించడంజరిగింది.సువర్ణ మేడం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు విద్య రంగానికి చేసిన సేవను కొనియాడడంజరిగింది. ఈ కార్యక్రమంలో యు టీ ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి నాగేశ్వర రావు మరియు జి. వెంకటరెడ్డి జిల్లాకార్యదర్శి బి బాల సైదిరెడ్డి, పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు వై.కృష్ణారెడ్డి మరియు బి . సైదిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. దయాకర్, ఎస్ టీ యు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం . నరసింహారావు, జి. నాగరాజు పాల్గొన్నారు. అదే విధంగా కీతవారి గూడెం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యా మురాలు ఎం . సువర్ణ మేడం, గడ్డిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయురాలు డి. నాగమణి,వెలిదండ ప్రధానోపాద్యాయలు మండల నోడల్ అధికారి కే. కనకయ్య,పోనుగోడు జి హెచ్ ఎం . నర్స కుమారి రాయినీ గూడెం. జి హెచ్ ఎం నాగమణి, గానుగబండ జి హెచ్ ఎం . పిచ్చయ్య, కల్మలచెర్వు జిహెచ్ఎం .పి. వీరబాబు, గరిడేపల్లిఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాద్యాయులు సాయిలు తో పాటు మండలం లోని వివిధ పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయిని, ఉపాద్యాయులుపాల్గొన్నారు.

# రాజీ మార్గమే... రాజ మార్గం

## జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్

ఈ నెల 13వ తేదీ న జరుగుతున్న "జాతీయ లోక్ అదాలత్"ను

కక్షిదారులు సద్వినియోగం చేసుకోగలరు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 13 వ తేదీన ఆసిఫాబాద్ సిర్పూర్ టీ కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కక్షీదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు మీపై కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు యాక్సిడెంట్ కేసులు వ్యక్తుల పై దాడి చేసే కేసులు చీటింగ్ కేసులు వివాహ బంధానికి సంబంధించిన కేసులు చిన్న చిన్న దొంగతనం కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు ఈ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలనుకునేవారు సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా కోర్ట్ కానిస్టేబుల్స్ ని సంప్రదించాలని అన్నారు జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు

# ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**అక్షర విజేత ఖమ్మం:-** ప్రజా చైతన్యమే లక్ష్యంగా మహాకవి కాళోజీ నారాయణ రావు రచనలు సాహితీవేత్తగా సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ప్రజాకవి కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి అని, పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి అని అన్నారు. ప్రజాకవి కాళోజీ నారా యణరావును యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రగతి పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ప్రముఖ కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ విద్యార్థులతో కలిసి కాళోజి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినిలు తెలంగాణ భాష, సంస్కృతి ప్రాముఖ్యతను కవితా రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భాష మన గుర్తింపు,మన గర్వకారణమని,కాళోజి భావజాలం తెలంగాణ ఆత్మకు ప్రతిబింబమని అన్నారు. కార్యక్రమంలో అందరూ తెలంగాణ భాషను గౌరవించుకుంటూ కాపాడుకోవాలని సంకల్పబద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం



**అక్షరవిజేత,రాయికల్ :** భూపతిపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలను మండల రెవెన్యూ అధికారి నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, ఎంఈఓ రాఘవులు, ఎంపీవో సుష్మ ప్రారంభించారు. క్రీడలు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తాసిల్దార్ పేర్కొన్నారు. 18 గ్రామాల నుంచి వచ్చిన 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యు.వి.రమణి, కన్వీనర్ కృష్ణప్రసాద్, ఆర్గనైజర్ రాజగోపాల్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగపడని పబ్లిక్ టాయిలెట్

పేరుకే ప్రజా మరుగుదొడ్లు,

మరుగుదొడ్లని బాగు చేయని మున్సిపల్ అధికారులు

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పబ్లిక్ టాయిలెట్ ముందు నిరసన




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం కాగజ్ నగర్ మున్సిపల్ కేంద్రంలోనీ సర్ సిల్క్ చౌరస్తా వద్ద లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్స్ ని నిర్మించారు సంవత్సరం గడవ ముందే మరుగుదొడ్లు మరమ్మత్తులోకి చేరుకున్నాయి మరమ్మత్తులు చేయడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు పబ్లిక్ కోసం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి తప్ప నిరు ప్రయోగంగా ఉంటే ఎవరికి ప్రయోజనం సర్ సిల్క్ ఆటో చౌరస్తాలో గల పబ్లిక్ టాయిలెట్ ఉపయోగంలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఆ పబ్లిక్ టాయిలెట్లో నీటి సౌకర్యం ఏర్పాటు చేసి మరుగుదొడ్లని మనమత్తులు చేయించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేస్తామని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్ గొడిసెల కార్తీక్ మరియు ప్రజలు ఎస్.కె నిజాం అబ్దుల్లా నహీమ్ కమర్ అలీల్ తదితరులు పాల్గొన్నారు

# మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలంగాణ భాషా దినోత్సవం...



**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో తెలుగు విభాగ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గొడవని తన గొడవగా భావించిన మహాకవి కాళోజీ అని పేర్కొన్నారు. ఆ తర్వాత ముఖ్య అతిథిగా వచ్చిన డి.ఎస్.ఎస్.ఆర్ కృష్ణ ఆంగ్ల ఉపన్యాసకులు, కవి విమర్శకులు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన జీవితం మొత్తం తెలంగాణకు అంకితంగా బ్రతికారని తెలంగాణ ప్రజల పక్షాన నిలబడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, సి ఓ ఈ జి.లింగారెడ్డి, తెలుగు అధ్యాపకులు ఏ.శ్రీను తదితర అధ్యాపకులు విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీని స్ఫూర్తిగా తీసుకోవాలి....

# ప్రజల కోసం పనిచేసిన మహా వ్యక్తి కాళోజీ..

కె.యు అసిస్టెంట్ ప్రొఫెసర్ – డా.కర్రె సదాశివ్...

ఎల్.బి కళాశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం...




**అక్షర విజేత, వరంగల్:** తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి,సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డా.కర్రె సదాశివ్ అన్నారు.మంగళవారం ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా లాల్ బహదూర్ కళాశాలలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు...ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అరుణ డివిచ్ రావ్ తో కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని,ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు.. సమావేశంలో చిన్నారి అనన్య తన గానంతో అందరిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె.రాజేందర్ రెడ్డి, తెలుగు విభాగ అధిపతి ఉమ్మగోని శ్రీనివాస్, అధ్యాపకులు కె.యాకయ్య, రాఘవేందర్ రెడ్డి, హింగే రాజేశ్వరరావు, నగేష్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ వసతి గృహం - బాల బాలికలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన..



అక్షరవిజేత,మునగాల : వర్షాకాలంలో నీరు కాలుష్యతమై సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని వాటి పట్ల అప్రమతంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు స్రవంతి, రవీందర్ అన్నారు. మంగళవారం మునగాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం, బాయ్స్ ఎస్సీ హాస్టల్లో విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ. నీరు, ఆహారం, పరిసరాలు కాలుష్యతం కావడం వల్ల విరోచనాలు, టైఫాయిడ్, కామెర్లు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని పరిశుభ్రమైన నీరు శుభ్రమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్లాస్టిక్ డబ్బాలు కొబ్బరి చిప్పలు మురుగునీటి కాలవల్లో నీరు నిలువ ఉండకుండా పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు ఎవరికైనా జ్వరం కానీ ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే మా వైద్య సిబ్బందికి తెలియజేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాసరావు, సురేష్, నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ..

అక్షరవిజేత,మునగాల: ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లు ఓ సామాజిక కార్యకర్త నిరుపేద కుటుంబానికి సహాయం చేశారు. వివరాల్లోకి వెళితే మునగాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది గా జీవితం సాగిస్తున్నా అన్నపాక వెంకటరత్నం గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో అకారణంగా మృతి చెందారు. సామాజిక కార్యకర్త చింతకాయల నాగరాజు మిత్ర బృందంతో మంగళవారం మృతి చెందిన కుటుంబానికి వారి గృహంలో ఒక నెలకు సరిపడా బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శీను, వెంకటేష్, వేణు, గురువయ్య,, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం....





అక్షరవిజేత మామడ: మండలం నల్గుర్తి గ్రామానికి చెందిన ఉదయ్ (19) అనే యువకుడు బైక్ పై నిర్మల్ వస్తుండగా... లక్ష్మణ చందా మండలం కనకాపూర్ వద్ద లారీ ఢీ కొట్టిన సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు. నిర్మల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి రావు వద్ద ఉదయ్ కొంతకాలంగా పనిచేస్తున్నాడు. సోమవారం వరకు హైదరాబాదులోనే ఉన్న ఉదయ్ అత్యవసరంగా పని ఉందని చెప్పి స్వగ్రామానికి వచ్చాడు. పని ముగించుకుని తిరుగు ప్రయాణంలో నిర్మల్ కు వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. సమాచారం తెలిసిన వెంటనే హైదరాబాద్ లో ఉన్న డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు బయలుదేరి వచ్చారు. ఈ ఘటన ఆయన కుటుంబంతో పాటు స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

## ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందనసభ




అక్షర విజేత గజ్వేల్: తెలుగులో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులు గా తీర్చిదిదడంలో సిద్దయ్య ప్రముఖ పాత్ర వాహిచారుఅని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్య బోధన చేసిన సిద్దయ్య ఇటీవల పదవీ విరమణ పొందిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం మరియు ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ నిర్వహించి తెలుగు ఉపాధ్యాయుడు సిద్ధయ్య దంపతులను శాలువాతో సత్కరించి కళనుత్ర్యల మధ్య సిద్దయ్య పదవి విరమణ అభినందన సభను ఘనంగా నిర్వహిచి శు భాకాంక్షలు తెలియజేశారు.సందర్భంగా పిఆర్టియు మాట్లాడుతూ విద్యార్థులను విద్యావంతులను చేసే శక్తి ఒక ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ ములుగు మండల విద్యాధికారి ఉదయ భాస్కర్,మండల పిఆర్టియు ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్,మండల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు రమేష్ గుప్తా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కలిసిన మాజీ జెడ్పిటిసి సభ్యులు పల్లె ప్రకాష్ రావు రెబ్బెన మండల మాజీ ప్రజాప్రతినిధులు మరియు రైతులు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కొమురం భీం రెబ్బెన మండలంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర యూరియా కొరతని ఈరోజు కలెక్టర్ వెంకటేష్ దొత్రే విన్నవించగా కలెక్టర్ స్పందించి వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులను పిలిపించి యూరియా సమస్య ని పై అధికారుల తో ప్రత్యేకంగా మాట్లాడారు రెండు మూడు రోజులలో ప్రత్యేకంగా యూరియా తెప్పించి రైతులకు యూరియా అందే విధంగా ఏర్పాట్లు చేస్తామని తెలియజేయడం జరిగింది కావున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని తెలియచేశారు ఈ కార్యక్రమంలో రెబ్బెన మాజీ జెడ్పిటిసి సభ్యులు పల్లె ప్రకాష్ రావు మాజీ ఎంపిటిసి సభ్యులు కోవూరు శ్రీనివాస్ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం చారి మాజీ సర్పంచి పర్వతాలు బట్టి పోచయ్య వెంకటరెడ్డి నగోష గొండయ్య మహారాజ్ కమలాకర్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీదే అప్రజాస్వామిక పాలన

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

### ఓట్ల చోరీతో గద్దెనెక్కి హామీలు ఏమార్చి




అక్షర విజేత ఖమ్మం:- 11 ఏండ్ల నుండి దేశంలో బిజెపి అప్రజాస్వామిక పాలన సాగుతోందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. ఖమ్మంలో కాంగ్రెస్ పాలనపై బీజేపీ చేసిన ధర్నాను ఖండిస్తూ ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... బిజెపి మోడీ పరిపాలన ఎలా ఉందంటే వారు అధికారంల్లోకి వచ్చే ముందు కేంద్రంలో అనేక డోల్ల హామీలను ప్రకటించి దొడ్డి దారిన అధికారంలోకి వచ్చారు బిజెపి అధికారం లోకి వచ్చి నేటి 11 సంవత్సరాలు దాటింది ఆనాడు బిజెపి అధికారం చేపట్టడానికి ఈ దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నల్లధనన్ని వెలికి తీసి ప్రతి పేదవాడు అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తానని, స్విస్ బ్యాంకులో మూలుగుతున్న నల్లధనాన్ని ఇండియాకు రప్పించి ఇండియా కష్టాలు తీరుస్తానని అనేక బూటకపు మాటలు చెప్పి అధికారాన్ని చేపట్టారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా ఏ ఒక్క హామీని నెరవేర్చపోగా రాజ్యాంగాన్ని నిర్వీర్యపరిచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి పాలనపై ప్రజలు ఇసుకుపోతే అది గమనించి నా మోదీ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దొంగ ఓట్లు సృష్టించుకుని కొంతమంది దొంగల్ని కలుపుకొని కేంద్రంలో అధికారాన్ని చేపట్టి రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారు మీరుకూడా కాంగ్రెస్ పాలనపై విమర్శించే స్థాయికి వచ్చారా ఇక్కడ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రకటించి ఈ రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలిపి రాష్ట్రన్నీ అభివృద్ధిలో పరుగులు తీస్తున్న కాంగ్రెస్ పాలన మీకు నచ్చక పోవడానికి ప్రధాన కారణం మీలాగా కాంగ్రెస్ పార్టీ దోచుకు తినదని దోచుకునే అవలంబన కాంగ్రెస్ పార్టీకి లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్న సిగ్గుమాలిన వ్యవహారాలన్నీ మానుకొని జాగ్రత్తగా ఉంటే మంచిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్న ఈ రాష్ట్రంలో ఈ దేశంలో రాహుల్ గాంధీ ఆలోచన విధానంతోనే ఈనాడు బీసీ డిక్లరేషన్ తీసుకువచ్చి బీసీలకు రాజకీయాలలో ఉద్యోగాలలో అవకాశాలు కల్పించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంటే మీరు దాన్ని కాలయాపన చేసి బీసీ రిజర్వేషన్ను అమలుపరచకుండా అడ్డుపడుతున్నారు అడ్డుపడటమే కాకుండా అనేక అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు.. తస్మాత్ జాగ్రత్త మీ మోదీ పరిపాలనలో ప్రజలు ఏ రకంగా అవస్థ చెందుతున్నారు మొన్న బీహార్ లో మీ వ్యవహార శైలినీ ప్రజలందరూ గమనిస్తున్నారు. మీలాగా గంగ ఓట్లతో మేము అధికారంలోకి రాలేదు అలాంటి పని మేము చెయ్యం మీరంతా దొంగలు కాబట్టి దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చారని తెలియజేస్తున్నాను అది గమనించి మీరు ఈ రాష్ట్రంలో నడుచుకోవాలని లేని పక్షంలో ప్రజలు మీపై తిరగబడి మిమ్మల్ని ఎవర్ని కూడా బయట తిరగకుండా రాళ్లతో చెప్పులతో కొడతారని తెలియజేస్తున్నాను తస్మాత్ జాగ్రత్త.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మ దహనం...



అక్షర విజేత, దేవరకొండ : మంగళవారం భారతీయ జనతా పార్టీ దేవరకొండ మునిసిపల్ శాఖ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ పిలుపుమేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మ దహనం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా నల్గొండలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన రాజకీయ ప్రసంగం,ఇతర మతస్థుల గురించి గొప్పలు చెప్పడం ఏమిటని ప్రశ్నించిన బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అరెస్ట్ చేయడం సిగ్గు చేటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేశ్ అన్నారు.స్థానిక ఐబీ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఎదుట మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిష్టిబొమ్మ ను దగ్ధం చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హిందువుల మనోభావాలకు కనీసం గౌరవించకుండా వినాయక ఉత్సవాలకు,నిమజ్జనానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిందని అన్నారు.కేవలం తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇతర మతాల వారిని బుజ్జగిస్తూ మెజారిటీ హిందువుల పట్ల తమ వైఖరి మార్చుకోవడం లేదని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కి హిందువులు తగిన బుద్ధి చెబుతారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, గుండా అంజయ్య ఇడం రవికుమార్, ప్రధాన కార్యదర్శులు సముద్రాల సహదేవుడు, చిత్రాలనాగేంద్ర , చిలకరాజుబిక్కు, ఉపాధ్యక్షులుకాసుల శంకర్, చండిశ్వర్ ,రెడ్డి శంకర్ అర్థం రమేష్, సంపంగి సైదులు.చిత్రం ఉదయ్, అప్పం అజయ్, అవ్వారి శేఖర్, పొలగోని హరి, బూషరాజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.


# న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కిన రైతు..


క్రొత్త ఢిల్లీ
జూన్ 10, 2008

నా రైతు మిత్రమా,

భవదీయుడు
మన్మోహన్‌సింగ్





అక్షర విజేత,కమలాపూర్: కమలాపూర్ మండల పరిధిలోని నేరెళ్ల గ్రామానికి చెందిన అల్లాటి రాజేశ్వరరావు ఈ రైతుకు వచ్చిన తిప్పలు చెప్పితే ఇంత అన్యాయమా అని మీరే అంటరు.. ఇంతకీ రైతుకు జరుగుతున్న అన్యాయం ఏంటంటే.. ఈ రైతు డైరీ ఫార్మ్ కోసమని 2007 సంవత్సరంలో కమలాపూర్ లోని సహకార బ్యాంకులో 40 వేల రూపాయల లోన్ తీసుకున్నాడు.. అయితే 2008 లో అప్పటి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ లక్ష లోపు రుణాలు తీసుకున్న వారికి రుణమాఫీ చేసింది.. అదృష్టవశాత్తు ఈ రైతు రుణం కూడా మాఫీ అయింది.. ఏకంగా కేంద్ర ప్రభుత్వం నుండే రుణమాఫీ అయినట్లు రైతుకు పత్రాలు పంపినప్పటికీ స్థానిక సొసైటీ అధికారులు కూడా రుణమాఫీ అయినట్లు అదే సమయంలో నో డ్యూస్ సర్టిఫికెట్ తో పాటు క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇచ్చారు. దీంతో సంబరపడ్డ రైతు మన్మోహన్ సర్కార్ కు కృతజ్ఞత తెలిపారు.. ఇక అసలు విషయం మొదలైంది పంట సాగు కోసం బ్యాంకు లోన్ కోసం వెళ్లగా సహకార బ్యాంకు ఆఫీసర్ మాట్లాడిన తీరుతో అవాక్కయ్యాడు.. మీరు తీసుకున్న రుణం మాఫీ కాలేదని లక్షా 36 వేల రూపాయలు కట్టాలని రైతుపై ఒత్తిడి పెంచారు.. విస్తూ పోయిన రైతు ఏమి తోయక బ్యాంక్ అధికారుల ఒత్తిడితో రెండు దఫాలుగా పదివేల రూపాయల చొప్పున 20 వేలు కట్టేశాడు.. గతంలో రుణమాఫీ అయినట్లు బ్యాంకు ఆఫీసర్లు ఇచ్చిన పత్రాల కోసం ఇంట్లో వెతకడం ప్రారంభించాడు.. ఇంట్లో బ్యాంక్ ఆఫీసర్ ఇచ్చిన పత్రాలు దొరకడంతో.. సహకార సంఘ ఆఫీసర్లకు చూపినప్పటికీ ఫలితం లేకపోయింది.. ఇదెక్కటి అన్యాయం రుణమాఫీ అయినట్లు క్లియరెన్స్ ఇచ్చి మళ్లీ నన్ను లోన్ కట్టమంటే ఎలా అని ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం దొరకపోవడంతో రైతు కోర్టు మెట్లు ఎక్కి సంబంధిత శాఖ ఆఫీసర్లకు గత నెలలో నోటీసులు పంపినప్పటికీ ఎలాంటి రిప్లై లేదు.. ఇక ఆఫీసర్ల మోసంపై తాడోపేడో తేల్చుకుంటామని సిద్ధమైన సన్నకారు రైతు ఇలాంటి మోసం ఇంకా ఎంతమందికి జరిగిందన్న కోణంలో న్యాయం కోసం ఫైట్ చేస్తున్నడు. క్రాఫ్ లోన్ కోసం పోతే ఈ తతంగం బయటపడిందని మాలాంటి సన్నకారు రైతులపై ఇలా మోసాలకు ఒడిగడితే ఎట్లా బతికేది అని రైతు వాపోతూ న్యాయం చేయాలంటూ ఆఫీసర్లను చేతులెత్తి మొక్కుతున్నడు...

## తెలుగు ఉపాధ్యాయుడు సిద్దయ్యను సన్మానించిన

### మండల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి




అక్షర విజేత గజ్వేల్: సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబోధన చేసిన సిద్దయ్య ఇటీవల పదవి విరమణ పొందిన సందర్భంగా పాఠశాల ఆవరణలో మండల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రాం రెడ్డి సిద్దయ్య దంపతులను శాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాం రెడ్డి మాట్లాడుతూ సిద్దయ్య దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు రమేష్ గుప్తా బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం మండుటెండలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు




అక్షర విజేత గరిడేపల్లి : గరిడేపల్లి మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ వద్ద యూరియా కోసం రైతులు మంగళవారం ఉదయం భారీగా క్యూ కట్టారు. మండుటెండలో నడిరోడ్డుపై క్యూలైన్‌లో నిలబడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొత్తం సీజన్‌కు 7 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతానికి కేవలం 3 మెట్రిక్ టన్నుల యూరియానే సరఫరా చేసినట్లు అధికారులు తెలిపారు. యూరియా కొరత వల్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసులు సెక్యూరిటీ ఏర్పాటు చేసినప్పటికీ గందరగోళం నెలకొంది. ఒక్కో ఆధార్ కార్డు పై కేవలం రెండు యూరియా సంచులు మాత్రమే ఇవ్వడంతో చాలా మంది రైతులు అసహనం వ్యక్తం చేశారు. యూరియా సరఫరాను పెంచి రైతుల అవసరాలను తీర్చాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

## శ్రీ దుర్గా గ్యాండర్ రెస్టారెంట్లో రెస్టారెంట్ బిర్యానీలో బొద్దింక

### ఫిర్యాదు చేయడంతో రూ 25 వేలు జరిమానా



అక్షర విజేత, తాండూరు : తాండూర్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో శ్రీ దుర్గా గ్యాండర్ రెస్టారెంట్ బిర్యానీలో బొద్దింక ప్రత్యక్షమైంది. దీంతో కష్టమర్ తాండూరు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న మున్సిపల్ అధికారులు రెస్టారెంట్ ను తనిఖీ చేసి రూ 25 వేలు జరిమానా విధించారు. వివరాల ప్రకారం.. తాండూర్ పట్టణం లోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో శ్రీ దుర్గా గ్యాండర్ రెస్టారెంట్లో మధ్యాహ్నం వేళ కస్టమర్ చికెన్ బిర్యాని తినే సమయంలో బిర్యానీలో బొద్దింక కనిపించింది. ఈ విషయంపై కస్టమర్ దుర్గ రెస్టారెంట్ నిర్వాహకులతో చెప్పగా వాళ్లు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో , కస్టమర్ మున్సిపల్ కమిషనర్ కు లీఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న మున్సిపల్ అధికారులు శానిటేషన్ సిబ్బంది రెస్టారెంట్ ను తనిఖీ చేశారు. రెస్టారెంట్ అశు భ్రతంగా ఉండడానికి గమనించినట్లుగా గుర్తించారు. కస్టమర్ ఇచ్చిన ఫిర్యాదు అశుభ్రత రెండు గమనించిన మున్సిపల్ అధికారులు హెూటల్ నిర్వాహకులైన రాజశేఖర్ గౌడ్ పేరు మీద రూ 25 వేలు జరిమానా విధించినట్లుగా తెలిపారు. మరో మారు అశుభ్రతగా పాటిస్తే రెస్టారెంట్ సీల్ చేయడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలలో పారిశుద్ధ్య అధికారులు వెంకటయ్య, అశోక్, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అక్షర విజేత ఇల్లంతకుంట : మండలంలోని గాలిపల్లి గ్రామంలోని అంబేద్కర్ కాలనీ లో మంగళవారం జిల్లా వైద్యాధికారినీ డాక్టర్ రజిత ఆదేశాల మేరకు పల్లె దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి శిబిరంలో 76 మంది చేకపు చేసుకున్నారు అందులో 5 ఫీవర్ కేసులకి ఆర్ డి టి మలేరియా టెస్ట్ చేయడం జరిగింది,మిగిలిన వారందరికీ బి పి, షుగర్ పరీక్షలు చేసి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగింది ,ఈ సందర్భంగా డాక్టర్ కట్ట రమేష్ మాట్లాడుతూ గాలిపల్లి పల్లె దవాఖాన పరిధిలోని 5 గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రజలందరు నిరు నిల్వ ఉండకుండా ప్రతిరోజూ డ్రై డే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అలాగే వ్యక్తిగత శుభ్రత పాటించాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్ ,ఏ ఎన్ ఎం కవిత, ఆశాలు భారతి, లక్ష్మి, సరిత, ప్రజలు, మిగతా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ భద్రత పై విద్యార్థులకు అవగాహన సదస్సు







**అక్షర విజేత ఖమ్మం:-** గుట్టల బజార్ మాంట్ ఫోర్ట్ హైస్కూల్ లో సైబర్ భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , (సైబర్ సెక్యూరిటీ ) పోలీస్ అధికారి శ్రీ.ఎం.విజయకుమార్ హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో పాటు సైబర్ నేరాలూ పెరుగుతున్నాయని అన్నారు . నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులకు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించడం , సోషల్ మీడియా , ఆన్‌లైన్ గేమింగ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని , పాస్‌వర్డ్ భద్రత మరియు తెలియని వ్యక్తులు పంపే నకిలీ ఈ - మెయిల్స్ , మెసేజ్‌లు లేదా లింక్‌లను నమ్మవద్దని , వ్యక్తిగత సమాచారం , ఫోన్ నంబర్లు తెలియని వ్యక్తులకు ఇవ్వద్దని అలాగే సైబర్ బెదిరింపులు మరియు తదితర అంశాల పై అవగాహనా కల్పించారు . పాఠశాల బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ ఈ సెషన్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని , భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామ గ్రామానికి సిసి రోడ్ల మంజూరు

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం.**

**ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.**





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని గ్రామాలలో నూతనంగా సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, రానున్న రోజులలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళ వారం వెంకటపూర్ మండలంలో సింగారకుంటపల్లె కొత్త గ్రామ పంచాయతీ భవనం అంచనా 20 లక్షలు, నర్సాపూర్‌లో అంతర్గత సిసి రోడ్లు (08 వర్క్స్) అంచన 40 లక్షలు, నారాయణగిరి పల్లి అంగన్‌వాడి భవనం అంచనా 12 లక్షల నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్ లతో కలసి శంకుస్థాపన, నారాయణగిరి పల్లి లో అంచన 45 లక్షల టి నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ (09 వర్క్స్) పనులను ప్రారంభించారు. ఈ సందర్భంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రధాన రహదారులను విస్తరణ పరచడం జరుగుతున్నదని అన్నారు. ఇండ్లు లేని నిరుపేద లందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు ఆందోళన కింద వద్దని తెలిపారు. ప్రతి మహిళ మహిళా సంఘాల గ్రూపులో చేరి వడ్డీ లేని రుణాలను పొందడమే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ అజయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల చెరువు కబ్జాలను అడ్డుకొని హద్దులను ఏర్పాటు చేయండి







**అక్షర విజేత, తాండూరు :** గొల్ల చెరువు శిఖం భూమినీ కబ్జాదారుల పైన చర్య తీసుకొని ,అక్రమ నిర్మాణాలను ఆపివేసి, సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని, తాండూరు మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం, నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మరియు ఇరిగేషన్ అధికారులకు గొల్ల చెరువు కబ్జాల పై పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మత్స్య కార్మిక సంఘం,గొల్ల చెరువు మత్స్య సహకార సంఘం మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం గొల్ల చెరువు కబ్జాలపై పిర్యాదు చేయడం జరిగిందనీ తెలిపారు, గొల్ల చెరువు శిఖం భూమి సర్వేచేయాలనీ హద్దు రాళ్లు ఏర్పాటు చేయలని ,కబ్జా దారులు శిఖం భూమిలోఇల్లు నిర్మాణం చేస్తున్నారు, వాటిని తొలగించాలని ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ఇంతవరకు అధికారులు ఏ చర్యలు చేపట్టలేరని అన్నారు .మళ్ళీ సబ్ కలేక్టర్,మరియుఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి పిర్యాదు ఇప్పుడు మరోజిల్లా మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం,గొల్ల చెరువు మత్స్య సహకార సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం ప్రధాన కార్య దర్శి అంబానీ బసయ్య ముదిరాజ్,గొల్ల చెరువు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు,జంగం నరహరి ముదిరాజ్,కార్యదర్శి జంగం ఆంజనేయులు ముదిరాజ్,మంత టి రాజు ముదిరాజ్,పకిరప్ప ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**యూరియా అందించడంలో రేవంత్ సర్కార్ విఫలం**





**అక్షర విజేత గజ్వేల్:** మర్కూక్ మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర వేకువ జామున నుండే యూరియా కోసం రైతులు బారులు తీరారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా క్యూ లైన్ లో ఉన్న యూరియా దొరుకుతుందనే నమ్మకం లేదని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వేకువ జామున నుండి అన్నం తినకుండా క్యూ లైన్ లలో నిలబడడంతో ఎండ తీవ్రతకు నిరాసానికి గురవుతున్నామంటూ పరువులు రైతులు ఆరోపించారు. ఒక్క రైతుకు ఒకటి లేదా రెండు బస్తాల యూరియా మాత్రమే ఇస్తే 10 ఎకరాల రైతు పరిస్థితి ఏంటో చెప్పాలని, ఒక్కసారి ఒక బస్తా ఇస్తే మళ్లీ ఆ రైతుకు 15 రోజుల వరకు యూరియా ఇవ్వకపోవడం పట్ల రైతులు రాష్ట్ర ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. యూరియా కోసం గంటల తరబడి ఎండనుసైతం లెక్కచేయకుండా లైన్లో నిలబడిన కొంతమందికి యూరియా దొరకకపోవడంతో నిరాశతో వెనిదిరిగారు. మరికొందరు మండల వ్యవసాయ అధికారి దగ్గర కూపన్లు రాపించుకున్న ఫర్టిలైజర్ దుకాణాల్లో గతంలో తీసుకున్నారని ప్రస్తుతం ఇవ్వమని రైతులను తిరస్కరిస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పంటకు ఫర్టిలైజర్ అందించడంలో పంట చివరి దశలలో ఉందని పొలాల్లో పని చేసుకునే సమయంలో యూరియా కోసం నానా అవస్థలు పడాల్సి వస్తుందని ఒక్క యూరియా బస్తా కోసం రైతు వేదిక దగ్గర, ఫర్టిలైజర్ దుకాణాల దగ్గర ఒక రోజు సమయం కేటాయించాల్సి వస్తుందని మండిపడుతున్నారు.

# పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న 19 వ డివిజన్ కార్పొరేటర్



**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్లోని ఇంటింటి చెత్తను ట్రాక్టర్ కి ఎత్తించడం జరిగినది. మరియు ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్ఐ అతిపెద్ద ఎం.ఎస్.ఎం.ఈ ఎక్స్పో




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్ లో బిఎన్ఐ గోనాట్ 2025 పేరుతో ఎంఎస్ఎంఈ ఎక్స్పో నిర్వహిస్తున్నామని బిఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా తెలిపారు. బంజారా హిల్స్ తాజ్ డెక్కన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రెండు రోజుల ఈ ఉత్సాహాన్ని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని చెప్పారు. ఎమ్మెస్సీ మీ భవిష్యత్తు దేశ నిర్మాణంలో వాటి పాత్ర తెలంగాణ ప్రభుత్వం ఈ రంగాన్ని బలపరచడానికి తీసుకుంటున్న ప్రయత్నాలపై ఫైర్ సైడ్ చాట్లో పాల్గొననున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్పో, సెమినార్ ఇదేనన్నారు. 400 పరిశ్రమల్లో 4000 పైగా వ్యాపార యజమానులతో విస్తరించిన నెట్వర్క్ బిఎన్ఐ కే దక్కుతుంది. ఈ నగరంలో 13వ సంవత్సరం పూర్తి చేసుకుంటూ గొ నాట్ ఐదో ఎడిషన్ కు ఆహ్వానం పలుకుతుందన్నారు. భారతదేశం మరియు ఇతర దేశాల నుంచి 20వేలకు పైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ బిఎన్ఐ గొ నాట్ 2025 స్థానిక వ్యాపారులను గ్లోబల్ స్టేజికి తీసుకెళ్లడానికి అనువైన వేదిక నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎన్ఏ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 15న చలో ఆరోగ్య శాఖ కమిషనరేట్ ముట్టడి విజయవంతం చేయండి



**అక్షర విజేత నర్సింహులపేట :** రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సేవలందిస్తున్నటువంటి ఏఎన్ఎంలు, గత 20 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ బేసిక్ లో తక్కువ వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్నామని , గ్రామాలలో తండాలలో గూడాలలో ఆరోగ్యపరమైన అనేక సేవలందిస్తూ పని భారంతో సతమతమవుతుంటే చేసిన సేవలను యాప్ ల ద్వారా ప్రభుత్వం ఆన్లైన్ చేయించడం, వలన రోగులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, వృద్ధులకు, పిల్లలకు ఆరోగ్య సేవలు పూర్తిస్థాయిలో అందించలేక, యాప్ ల ద్వారా ఆన్లైన్ సేవలు చేయలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా సేవలందించడం వలన పని భారం పెరిగి మానసిక ఒత్తిడికి లోనై ఆరోగ్యపరమైన సమస్యలను ఏఎన్ఎం లు ఎదుర్కొంటున్నామని, ఆఫ్ లైన్ సేవలు ఏ.ఎన్.ఎం లతో చేయించుకొని,ఆన్ లైన్ సేవలను ప్రభుత్వమే ప్రత్యేకంగా కంప్యూటర్ ఆపరేటర్ల నియమించుకొని ఆన్లైన్ సేవలు చేయించుకోవాలని, సెప్టెంబర్ 15న ఆరోగ్యశాఖ కమిషనరేట్ ముందు నిర్వహించే ధర్నాను జిల్లాలోని ఏఎన్ఎం లందరూ పాల్గొని విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు, ఇట్టి విషయంపై మంగళవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల మెడికల్ ఆఫీసర్, కవితకు మెమరండం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు, ప్రసన్న కుమారి, సుభద్ర, కళావతి, ఈశ్వరమ్మ, అనూష, కమల, విజయ, సుమతి, కృష్ణవేణి, శారద, నాగలక్ష్మి, జమున, ఆరోగ్య,స్రవంతి,నిర్మల మొదలగు వారు పాల్గొన్నారు.

# రాజ్ గోండు సేవాసమితి మామడ మండల నూతన కార్యవర్గం ఎన్నిక...



**అక్షరవిజేత మామడ:** మండల కేంద్రంలో మంగళవారం రోజున రాజ్ గోండు సేవాసమితి మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడిగా సిడం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి సిడం బాదు, ఉపాధ్యక్షులు మదన్ రావు,సలహాదారుడు సంతోష్ సభ్యులుగా తొడసం మాణిక్ రావు, మాడావి చిత్రు, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు గిరిజనులకు చెందవలసిన ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాళోజి జయంతి పురస్కరించుకొని నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలను ఎలుగెత్తి , ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లను కదుపుతుందని తన కలముతో ప్రజలను చైతన్యపరిచిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని కొనియాడారు.తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా ఉపాధ్యాయులు వాణి ,సాయిలు నిర్వహించిన పద్యాలు, సామెతలు, కవితలు, నృత్య ప్రదర్శన,పొడుపు కథలు ,శ్లోకాల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ కాళోజి తెలంగాణ మాండలికానికి నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. మన మాతృభాష అమ్మలాంటిదని అన్య భాషలు నేర్చుకున్న తల్లి భాషను మరువద్దని కోరారు. దేశభాషలందు తెలుగు లెస్సయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు భాషోపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్బీఓఎల్ ఎండీ బుయ్యని సరళా రెడ్డి శుభాకాంక్షల వెల్లువ

**బెస్ట్ బిసినెస్ అవార్డు అందుకోవడం పట్ల హర్షం**

**సన్మానించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గాజుల మాధవి కమలాకర్**



**అక్షర విజేత, తాండూరు** తాండూరు ఆర్బీఓఎల్ సంస్థ ఎండీ బుయ్యని సరళా రెడ్డి శు భాకాంక్షల వెల్లువ కొనసాగింది. ఇటీవల ప్రైవేటు మీడియా సంస్థ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025 కార్యక్రమంలో ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ ఎండీ బుయ్యని సరళా రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోనే సుస్థిరమైన వ్యాపారవేత్తగా బెస్ట్ ఎక్సలెన్స్ అవార్డ్ దక్కింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బుయ్యని సరళా రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఎండీ సరళా రెడ్డి నీ మహిళ నాయకులు, వ్యాపారులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గాజుల మాధవి కమలాకర్ మహిళాలతో వెళ్ళి బోకే అందించి సన్మానించారు. మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లి మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో మహిళా నాయకులు సుమలత, జయశ్రీ, హర్సియా, తదితరులున్నారు.

# ఒకే పేపర్ పై నాలుగు రకాల జీఎస్టీ

**వ్యతిరేకిస్తున్న పేపర్ మర్చంట్స్ అసోసియేషన్**



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఒకే పేపర్ పై నాలుగు రకాల జీఎస్టీ చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించింది. గతంలో 15 5% ఉన్న జీఎస్టీ ని 18 శాతానికి పెంచడానికి వారు వ్యతిరేకించారు. జిఎస్టి పెరగడంతో విద్యార్థుల పైన తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వారు వెల్లడించారు. మరువతు వ్యాపారం చేసే వారి పైన ఈ జీఎస్టీ ప్రభావం తీవ్రంగా ఉంటుందని, కొనుగోలు అమ్మకాలు చేసే విషయంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులు రాసుకునే నోట్బుక్ పైన జీరో జిఎస్టి ఉంటే, చదువుకునే టెస్ట్ బుక్స్ పైన 18% జిఎస్టి ఎలా వసూలు చేస్తారు అని ప్రశ్నించారు. ఇదే విషయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా కేంద్రంతో చర్చిస్తామన్న హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అభిషేక్, జాయింట్ సెక్రటరీ ఆసిస్, వికాస్, రమేష్ శ్రీనాథ్ తేజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఫోరం





**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ ,సహకార మరియు చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని మంగళవారం సాయంత్రం మంత్రుల నివాససముదాయంలో మర్యాద పూర్వకంగా కలిసి మార్కెట్ కమిటీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని వినతిపత్రం అందచేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ ల ఫోరం. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనంగా మారిన సాయికుమార్ మిస్సింగ్ సంఘటన



**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోఈ రోజు 09.09.2025 న 13:00 గంటలకు ఒక పిటిషన్ వచ్చింది, దీనిలో కేసు యొక్క వాస్తవాలు ఫిర్యాదుదారుడు . డి. మనసా, 08.09.2025 న సుమారు 05:00 గంటలకు, ఆమె మేల్కొన్నప్పుడు, తన భర్త శ్రీ గమనించినట్లు పేర్కొంది. సాయి కుమార్, ఎస్/ఓ దివంగత మార్కండ్యా, వయసు: 32 సంవత్సరాలు, ఎకలాన్య్వ పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న 32 సంవత్సరాలు, ఇంటి నుండి తప్పిపోయాడు. ఆమె అతని మొబైల్ నంబర్‌కు కాల్ చేయడానికి ప్రయత్నించింది, కానీ అది స్విచ్ ఆఫ్ చేయబడింది. ఆ తరువాత, ఆమె తెలిసిన అన్ని ప్రదేశాలలో శోధించింది మరియు బంధువులతో ఆరా తీసింది, కానీ ఫలించలేదు. అందువల్ల, ఆమె అవసరమైన చర్య కోసం అభ్యర్థించింది. అందువల్ల కేసు %జ=% లో నమోదు చేయబడింది. లేదు: 1030/2025 యు/హెచ్ మనిషి జవహర్నగర్ పిఎస్.తప్పిపోయిన వివరాలు:సాయి కుమార్, ఎస్/ఓ లేట్ మార్కండేయ, వయస్సు: 32 సంవత్సరాలు, ఓక్: ఓక్: ప్రైవేట్ జాబ్, కులం: పద్మసాలి, ఆర్/ఓ: ఎకలావ్యా స్కూల్ దగ్గర, మల్లికార్జున్ నగర్, బిజెఆర్ నగర్, కప్రా (ఎం), మెడ్చాల్ (డి), సెల్: 9059088140, ఎత్తు: 5.8 ",.

# పింఛన్లను విడుదల చేయండి

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆందోళన



**అక్షర విజేత ఖమ్మం:-** మూడు నెలలుగా పెన్షన్ రాక వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెన్షన్ మొత్తాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) ఖమ్మంలో ఆందోళనను నిర్వహించింది. వ్యవసాయ మార్కెట్ కమిటీలో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి జూన్ మాసం నుంచి నెలవారి పింఛన్ -రావడం లేదు. ఈవిషయమై పలుసార్లు అధికారుల దృష్టికి సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులు స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సంయుక్త అధ్యక్షులు జి. వీరస్వామి మాట్లాడుతూ పింఛన్ సొమ్ముపై ఆధారపడి జీవితాన్ని నెట్టుకొస్తున్న వారు తీవ్ర -ఇబ్బందులు పడుతున్నారని ఒక్క జూన్ మాసంలోనే ఉద్యోగులకు సంబంధించి పెన్షన్, వేతనానికి సంబంధించి రూ.90,33,442 రావాల్సి ఉందని జులై మాసంలో పింఛన్లకు సంబంధించి రూ.37,97,311, ఆగస్టు మాసానికి సంబంధించి పింఛన్ల సొమ్ము -రూ.38,56,481రావాల్సి ఉందని ప్రభుత్వం తక్షణం పింఛన్ మొత్తాన్ని విడుదల చేసి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగ విరమణ తర్వాత రావాల్సిన బకాయిలు రాక ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తగు రీతిలో స్పందించక పోతే ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, కోశాధికారి గుర్రాల శ్రీనివాసరావు, పెన్షనర్ల సంఘం నాయకులు మేరీ ఏసుపాదం, పెదమళ్ల సత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు,ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు,వీరభద్రరావు, ప్రసాదరావు, బెల్లం రాధాకృష్ణమూర్తి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే పేపర్ పై నాలుగు రకాల జీఎస్టీ

## వ్యతిరేకిస్తున్న పేపర్ మర్చంట్స్ అసోసియేషన్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఒకే పేపర్ పై నాలుగు రకాల జీఎస్టీ చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించింది. గతంలో 15 5% ఉన్న జీఎస్టీ ని 18 శాతానికి పెంచడానికి వారు వ్యతిరేకించారు. జిఎస్టి పెరగడంతో విద్యార్థుల పైన తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వారు వెల్లడించారు. మరువతు వ్యాపారం చేసే వారి పైన ఈ జీఎస్టీ ప్రభావం తీవ్రంగా ఉంటుందని, కొనుగోలు అమ్మకాలు చేసే విషయంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులు రాసుకునే నోట్బుక్ పైన జీరో జిఎస్టి ఉంటే, చదువుకునే టెస్ట్ బుక్స్ పైన 18% జిఎస్టి ఎలా వసూలు చేస్తారు అని ప్రశ్నించారు. ఇదే విషయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా కేంద్రంతో చర్చిస్తామన్న హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అభిషేక్, జాయింట్ సెక్రటరీ ఆసీస్, వికాస్, రమేష్ శ్రీనాథ్ తేజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్ నగర్ నుండి దంసలాపురం వరకు మున్నేటి కి ఇరువైపుల రిటైనింగ్ వాల్

## తుమ్మలకు స్థానికుల పాలాభిషేకం



**అక్షర విజేత ఖమ్మం:-** 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీవెంకన్న ఆనాడు వరదలప్పుడు కోరడం జరిగింది. అందుకు అనుకూలంగా ఈరోజు నిర్మాణానికీ ప్రణాళికలు సిద్ధం చేసి వరద బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి కార్పొరేటర్ గజ్జల లక్ష్మీవెంకన్న ఆధ్వర్యంలో పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపిన 28వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు మరియు స్థానికులు శతాబ్దాలు పాటు ప్రజలు గుర్తు పెట్టుకునే పనులు చేసి%౨౫%. జాతికి అంకితం యివ్వటం తుమ్మల మార్క్ అభివృద్ధి వరదలప్పుడే మాట ఇచ్చాడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు. తుమ్మల అంటే అభివృద్ధి-అభివృద్ధి అంటే తుమ్మల అని నమ్మిన జనం%౨౫%ప్రకాష్ నగర్ వరకు రిటైనింగ్ వాల్ కట్టి ఆపితే ఆ తర్వాత ఉన్న ప్రాంతాలైన ప్రకాష్ నగర్, శ్రీనివాస నగర్,అగ్రహారం,పాత కాలనీ,దంసలా పురం ,కొత్త కాలనీ మొత్తంగా ప్రజలకు జన నష్టం,ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరుగుతుందని అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన ఫ్లడ్స్ టైమ్ లో మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వారు తప్పకుండా రిటైనింగ్ వాల్ దంసలా పురం వరకు పొడిగిస్తాము అని మాట ఇచ్చి , ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు మా ప్రాంత వాసులంతా తుమ్మల కి ఎల్లప్పుడూఋణపడివుంటాము.ఖమ్మం జిల్లా లో తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో మరింత అభివృద్ధి జరగాలి ,తెలంగాణా లో రెండో అతిపెద్ద అభివృద్ధి చెందిన నగరంగా మన ఖమ్మం నగరాన్ని తీర్చిదిద్దాలనే సంకల్పం తో ఉన్న తుమ్మల కి ధన్యవాదాలు తెలుపుతు 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ , 28వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గజ్జల వెంకన్న , అంకాల వీరభద్రం, సుంకర సతీష్ వర్మ, కోండ్రు చైతన్య కుమార్, కనకయ్య, సలీం, ఏపూరి కృష్ణ, లింగయ్య, వెంకటేశ్వర్లు, వెంకటరమణ. స్థానికులు: సుధాకర్, లాయర్ శ్రీను, బాలరాజు, శ్రీను, అంజి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వలన నష్టపోయిన కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ చేసిన మంత్రి సీతక్క






**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణం గా నష్టపోయిన 495 కుటుంబాలకు యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సంస్థల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ లో భాగంగా గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టు నగర్ లో పలు గ్రామాల లోని 149 కుటుంబాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ యునైటెడ్ వే ఆధ్వర్యం లో ప్రతి కుటుంబానికి బియ్యం, పప్పులు, నూనె, గోధుమ పిండి, సబ్బులు తదితర నిత్యావసర సరుకుల ను అంద చేయడం జరుగు తుందని తెలిపారు. బాధిత కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ సహాయాన్ని అందించడం మూసుకొచ్చారని అన్నారు. ప్రతి సంవత్సరం భారీ వర్షాల వలన పలు గ్రామాల్లో ప్రజలు నష్టపోతుంటారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని, ఏ ఒక్క కుటుంబం ఆహారం లేక ఇబ్బందులు పడకుండా నిత్యవసర సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు కూడా అవసరమైన సహాయం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సంస్థల ప్రతి నిధులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అతి ప్రమాదకరంగా మారిన లేప్రాస్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ వెళ్లే రహదారి

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అధికారులకు ఇటువంటి దారుణమైన రోడ్లు కనిపించకపోవడం సిగ్గుచేటు..



**అక్షర విజేత,కాప్రా జవహర్ నగర్** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని లేప్రెస్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ వెళ్లే రహదారి పరిస్థితి చూస్తే జంతువులు నివసించే ప్రాంతంలో ఉండే విధంగా కాకుండా అంతకన్నా ధారమైన రోడ్డు ఈ రోడ్డుమేము మనుషులమే దాదాపు 3,4 సంవత్సరాల నుంచి చెన్నాపురం నుంచి లెప్రసీ కాలనీ డబుల్ బెడ్ రూమ్ లోకి వెళ్లే ప్రధాన రహదారి పైప్లైన్ కోసం తవ్వి రోడ్డును ఏమాత్రం మరమ్మత్తు చేయకుండా గాలికి వదిలేసిన అధికార పార్టీ నాయకులు అధికారులు.ఈ రోడ్డును వికలాంగులు, సామాన్య ప్రజలు ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇక్కడ నుండి వాహనాలు వెళ్లాలంటే చాలా ప్రమాదంగా ఉంది, ఎవరైనా గర్భిణీ స్త్రీలు అవసరం ఉండి వెళ్తే చాలా ప్రమాదం. రోడ్డు ఇంత దారుణంగా ఉన్నప అధికార కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు దీని గురించిపట్టించుకోకపోవడం సిగ్గుచేట.

# ప్రతి శాఖ అధికారులు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి

మేడారం జాతరపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి.

150 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు.

భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించాలి.

దేవుళ్ళ వద్ద రాజకీయం చేసిన నాయకులు ఎవరు ఎదగలేదు.

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క






**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, మేడారంలో జరుగుతున్న పనులను పరిశీలించడానికి వారంలోగా ముఖ్యమంత్రి మేడారాన్ని పర్యటిస్తారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం జిల్లాలోని ఎస్ఎస్ తాడువాయి మండలం మేడారం గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర లతో కలసి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న విఐపి పార్కింగ్ రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, హరిత హోటల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మేడారంలోని ఐటీడీఏ సమావేశపు హాల్లో అమ్మవార్ల పూజారులు, అన్ని శాఖల అధికారులతో శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్ల రూపాయలను కేటాయించిందని, కేటాయించిన నిధులతో ఆయా శాఖల అధికారులు 100 రోజుల నిర్ణీత సమయం లో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గద్దెల ప్రాంతంలో పూజారుల మనోభావాలు దెబ్బ తినకుండా వారి సూచనలు మేరకు నూతన హంగులతో శ్వాశతంగా నిలిచిపోయేలా పనులు చేయాలని, మేడారం గ్రామస్తులు పూజార్ల అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర పండుగనే కాకుండా మరో కుంభమేళా తరహాలో జరగనున్న జాతరకు సామాన్య పౌరుని నుండి రాష్ట్రపతి, ప్రధానమంత్రి లాంటి ముఖ్యులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వివిఐపి లకు ఇబ్బందులు రాకుండా విమానాలు సైతం దిగే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈసారి చేపట్టనున్న పనులు శాశ్వతంగా ఉండే విధంగా పనులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. దేవుళ్ళు కలిగిన ప్రాంతంలో రాజకీయాలు చేసే ఏ రాజకీయ నాయకుడు ఎదగలేదని, రానున్న మహా జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించేలా జాతర ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ప్లేచ్ ఇండియా ఫౌండేషన్ స్థపతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఈ శివ నాగిరెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి,పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మధు కాలనీలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మధు కాలనీలో డ్రైనేజీ పొంగి పొర్లడంతో కాలనీవాసులు దుర్వాసనను పీల్చుకొని రోగాల బారిన పడుతున్నామని గొట్టిముక్కుల మాజీ ఎంపిటిసి చాకలి గోపాల్ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు కాలనీవాసులు సమాచారం అందించడంతో మున్సిపల్ ఉద్యోగి మా దగ్గరకు వచ్చి మమ్మల్ని బెదిరిస్తున్నాడని కాలనీవాసులు ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీని బాగు చేయాలని అన్నారు. కాలనీవాసులపై బెదిరింపులకు పాల్పడిన మున్సిపల్ ఉద్యోగిని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారిని మణిహారిక అరెస్ట్



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిని, నార్సింగ్ మున్సిపాలిటీ టౌన్ ప్లానర్ మణిహారిక 4లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడింది. మంచిరేవుల లోని వినోద్ అనే వ్యక్తి కి చెందిన ప్లాట్ కు ఎల్ ఆర్ ఎస్ క్లియర్ ప్రక్రియను మొదలుపెట్టటానికి నార్సింగ్ మున్సిపాలిటీ టౌన్ ప్లానర్ మణిహారిక 10 లక్ష డిమాండ్ చేసింది. 4లక్షలకు ఒప్పందం కుదిరింది. నిహారిక భారీగా కొంచెం డిమాండ్ చేయడంతో ప్లాట్ ఓనర్ వినోద్ ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం వినోద్ నుండి 4 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం నార్సింగ్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో సోదాలు చేశారు.నిందితురాలు టౌన్ ప్లానింగ్ అధికారిని మణిహారికను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అవినీతి నిరోధక విభాగం ప్రజాసంబంధాల అధికారి పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి లంచం కోసం డిమాండ్ చేస్తే ప్రజలు 1064 నెంబర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఏసీబీ డిఎస్పి శ్రీధర్ తెలిపారు.

# ఏజెన్సీ గీత కార్మికులకు అందరికీ సేఫ్టీ మోకులు తక్షణమే ఇవ్వాలి

సేఫ్టీ మొకుతో సేఫ్టీ గా ఉండాలి.

ప్రతి ఒక్కరూ కాటమయ్య రక్షణ కిట్టు ఉపయోగించు కోవాలి.

ముఖ్యఅతిథిగా హాజరైన ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్.

కల్లు గీత కార్మికుల సంఘం ప్రధాన ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ములుగు మండలంలోని, జంగాలపల్లి, ఇంచర్ల తాటి వనంలో మూడో విడత కాటమయ్య రక్షణ కిట్ సేఫ్టీ మొకుల ట్రైనింగ్ ట్రైనర్స్ తో గీత కార్మికులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎక్స్ ఐజ్ సీఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ, వృత్తుల్లో ఒకటైన కల్లు గీత వృత్తి అతి ప్రమాదకరమైనదని కావున గీత కార్మికులకు ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వడం జరుగుతుందని వాటిని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల నుండి కల్లుగీత కార్మిక సంఘం నిరంతర పోరాటాల ఫలితంగా ప్రభుత్వం గీత కార్మికుల కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు మృత్తి చేస్తున్న ప్రతి ఒక్కరికి ఏజెన్సీ నాన్సెన్స్ అనే తేడా లేకుండా అందరికీ ఇవ్వాలని ఆయన అన్నారు. తక్షణమే అందరికీ టూ వీలర్ బైక్ లు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన నా ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే పరిష్కారం చేయాలని రవిగౌడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని దానికోసం భూమి చూపించాలని కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ మొకుల ట్రైనర్స్ , కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా కమిటీ సభ్యులు పులి రమేష్ గౌడ్,గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మునసపెల్లి మొండయ్య గౌడ్, ఇంచెర్ల కల్లు గీత సొసైటీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి దూలం శ్రీనివాస్ గౌడ్, కోనూరు రమేష్ గౌడ్, బీమగాని సాంబయ్య గౌడ్,తండా ప్రభాకర్ గౌడ్, ఎక్స్ ఐజ్ సిబ్బంది , బీసీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

# కాళోజీ జయంతి, చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కవిత



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా, అలాగే వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కాళోజీ సాహిత్యం ప్రజల సమస్యల ప్రతిబింబమని, ఆయన రచనలు ఎల్లప్పుడూ సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. అలాగే చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో సాధారణ మహిళ శక్తి ఏమిటో చూపించిన వీరనారి అని గుర్తు చేశారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తి తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి సభ్యులు, సాంస్కృతిక రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతి రేషన్ షాపులో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఆవిష్కరణ కార్యక్రమం

## ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మరియు బిజెపి నాయకులు..



**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా పేద మధ్యతరగతి 80 కోట్ల మందికి, 2019 నుండి 10 సంవత్సరాల వరకు ప్రతి మనిషికీ 5 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్న మోడీ కేంద్ర ప్రభుత్వం అని వినియోగదారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి ,నక్క కిషోర్ గౌడ్, రాకేష్ గౌడ్.జూపల్లి నరేష్. కృష్ణ చారి, రాజు, సతీష్, మరియు జిల్లా ఎండోమెంట్ సెల్ సంతోష్ , మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి పాండే, చంద్రకళ పాల్గొనడం జరిగింది.

# రైతులకు యూరియా

## అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...

## తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**అక్షర విజేత, తాండూరు :** రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విమర్శించారు. మంగళవారం పైలెట్ రోహిత్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేస్తూ తాండూరు నియోజకవర్గంలో రైతులు యూరియా కోసం కష్టాలు చూస్తుంటే బాదేస్తుందని అన్నారు. రైతులకు సకాలయంలో యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం, రేవంత్ రెడ్డి , మంందం చ వా వ్ లేవకపోవడం రైతులకు కన్నీళు మిగిలిస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా అందించకుండా రైతుల మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు వర్షాల వల్ల పాడైపోతున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు యూరియా కోసం బారులు తీరే పరిస్థితులను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకవచ్చిందని , గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో పదేళ్ల పాలనలో రైతుల ఎనాడు యూరియా ఇబ్బందులు రాలేదని గుర్తుచేశారు. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులను మళ్లీ తీసుకవచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు. 50 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి 50 బస్తాల యూరియాను కూడా తీసుకరాలేదని ఎద్దేవా చేశారు. రైతులు యూరియా కోసం రోడ్డున పడితే బీజేపీ నేతలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తక్షణమే రైతులకు అవసరమయ్యే యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలబడి.. పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.

# ఎన్‌టీపీసీ లాభం 5,169 కోట్లు



విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్‌టీపీసీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.5,169.69 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతిక్రతం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.5,208.87 కోట్ల లాభంతో పోలిస్తే స్వల్పంగా తగ్గినట్లు పేర్కొంది. పన్నులకు అధికంగా నిధులు వెచ్చించడంవల్లనే లాభాలపై ప్రభావం చూపాయని పేర్కొంది. కంపెనీ ఆదాయం ఈసారి రూ.45,597.95 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది.

**ఐసీఐసీఐ ఆకర్షణీయం**

ఐసీఐసీఐ బ్యాంక్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.11,792 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.10,272 కోట్లతో పోలిస్తే 15 శాతం వృద్ధిని కనబరిచింది. బ్యాంక్ ఆదాయం కూడా రూ.42,792 కోట్ల నుంచి రూ.48,368 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.3 శాతం నుంచి 1.96 శాతానికి తగ్గగా, అలాగే నికర ఎన్‌పీఏలు కూడా 0.44 శాతం నుంచి 0.42 శాతానికి దిగొచ్చాయి.

# ఐసీఐసీఐ బ్యాంకు నికర లాభంలో 15 శాతం వృద్ధి.. ఎన్పీఏల్లో పురోగతి ఇలా




ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో నికర లాభం 15 శాతం పెంచుకుంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంతో పోలిస్తే 2024-25 తృతీయ త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ నికర లాభం రూ.11,792 కోట్లు (15శాతం) గడించింది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.10,272 కోట్ల నికర లాభం గడించింది. వివిధ రూపాల్లో బ్యాంకు ఆదాయం రూ.42,792 కోట్ల నుంచి రూ.48,368 కోట్లకు పెరిగింది. 2023-24 తృతీయ త్రైమాసికంలో బ్యాంకు వడ్డీ ఆదాయం రూ.36,695 కోట్లు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.41,300 కోట్లకు పెరిగింది. బ్యాంకు స్థూల మొండి బకాయిలు (ఎన్పీఏ) 2.3 నుంచి 1.96 శాతానికి తగ్గాయి. నికర మొండి బకాయిలు (ఎన్పీఏ) 0.44 నుంచి 0.42 శాతానికి దిగి వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో క్యాపిటల్ అడిక్వసీ రేషియో 14.61 నుంచి 14.71 శాతానికి పెరిగింది.

# యూజ్డ్ కార్లలో మారుతి స్విఫ్ట్‌దే హవా..!



కరోనా మహమ్మారి తర్వాత అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీ వైపు మొగ్గు చూపుతున్నారు. వెసులుబాటు ఉన్నవారు కొత్త కార్లు కొనుగోలు చేస్తే, ఆ అవకాశం లేని వారు యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నారు. 2024 యూజ్డ్ కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి స్విఫ్ట్ మొదటి స్థానంలో నిలిచింది. దేశంలోని మెట్రో పాలిటన్ నగరాలు, నాన్ మెట్రో నగరాల పరిధిలో అత్యధికంగా 'స్విఫ్ట్' కారుకు డిమాండ్ ఎక్కువగా ఉందని కార్స్24ఎస్ 'గేర్ అఫ్ గ్రోత్: 2024 ఇండియన్ యూజ్డ్ కార్ల మార్కెట్ నివేదిక'పేర్కొంది. మారుతి సుజుకి స్విఫ్ట్ తర్వాత హ్యుందాయ్ శాంట్రో, టాటా టియాగో ఎన్ఆర్‌జీ, మారుతి సుజుకి వ్యాగన్-ఆర్ తదితర యూజ్డ్ కార్లకు గిరాకీ బాగానే ఉంది. 2023లో 46 లక్షల యూనిట్లు అమ్ముడైన యూజ్డ్ కార్ల మార్కెట్ 2030కల్లా 10.8 మిలియన్ యూనిట్లకు చేరుతుంది. యూజ్డ్ కార్ల మార్కెట్‌లో 2024లో మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ టాప్‌లో నిలిచాయి. 2023తో పోలిస్తే గతేడాది కార్ల సేల్స్ ఐదు రెట్లు పెరిగాయి. 2023లో మాదిరిగానే 2024లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు గణనీయంగానే అమ్ముడయ్యాయి. గతేడాది మొత్తం యూజ్డ్ కార్ల విక్రయంలో ఎస్‌యూవీల వాటా 16.7 శాతంగా ఉంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు ఫేవరెట్లుగానే ఉన్నాయి. యూజ్డ్ కార్ల విక్రయాల్లో మహారాష్ట్ర 16.4శాతం, ఉత్తరప్రదేశ్ 11.7శాతం, ఢిల్లీ 13.8 శాతం వాటా కలిగి ఉన్నాయి. కొత్త కార్ల విక్రయాలు, యూజ్డ్ కార్ల విక్రయాలకు మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. సగటున కొత్త కార్ల విక్రయాలు 32శాతం వృద్ధి చెందితే, యూజ్డ్ కార్ల సేల్స్ 24 శాతంగా ఉన్నాయి. ధరలు పెరుగుతున్నా, కొనుగోలుదారులు తమ బడ్జెట్‌లోనే యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నా క్వాలిటీతో రాజీ పడటం లేదని ఆ నివేదిక తెలిపింది. కరోనా మహమ్మారి తర్వాత షేర్డ్ ట్రాన్స్‌పోర్ట్‌తో పోలిస్తే సేఫ్టీ, సౌకర్యం కోసం పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్న వారు 12 శాతం మంది ఉంటారని ఆ నివేదిక సారాంశం.

# బంగారం 83,000

రికార్డు స్థాయికి చేరుకున్న పదిగ్రాముల ధర



బంగారం భగభగమండుతున్నది. ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పుత్తడి ధర మరో శిఖరానికి చేరుకున్నది. వరుసగా ఎనిమిది రోజులుగా పెరుగుతూ వచ్చిన గోల్డ్ ఏకంగా రూ.83 వేల మైలురాయిని అధిగమించింది. ఈ చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులతో దేశీయంగా డిమాండ్ ఊపందుకున్నదని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పద్రిగాముల బంగారం ధర రూ.200 ఎగబాకి రూ.83,100 పలికింది. అంతకుముందు ఈ ధర రూ.82,900గా ఉన్నది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర రూ.200 అధికమై రూ.82,700 పలికింది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ పదిగ్రాముల బంగారం ధర రూ.330 ఎగబాకి రూ.82,420కి చేరుకోగా, 22 క్యారెట్ ధర మరో రూ.300 అధికమై రూ.75,500గా నమోదైంది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది. కిలో వెండి ఏకంగా రూ.500 అధికమైంది. బులియన్ మార్కెట్లో వెండి రూ.94 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో కూడా వెండి రూ.1,000 అధికమై రూ.1,05,000 పలికింది.

# బ్యాంకులకు నిధులు కటకట!



3 లక్షల కోట్లకు చేరిన లోటు

ఏ పని ముట్టుకోవాలన్న డబ్బే ప్రధానం. కానీ ఈ డబ్బును రుణాలుగా ఇచ్చే బ్యాంకుల వద్ద నగదు కొరత తారా స్థాయికి చేరుకున్నది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు నిధుల లేమితో సతమతమవుతున్నాయి. నిధులు లభించకపోవడంతో భారీ ప్రాజెక్టులకు రుణాలు ఇవ్వడానికి జంకుతున్నాయి. దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థ లిక్విడిటీ లోటు పదేండ్ల గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ లోటు రూ.3.3 లక్షల కోట్లు(38.2 బిలియన్ డాలర్లు)గా ఉన్నట్లు బ్లూంబర్గ్ ఎకానమి ఇండెక్స్‌లో వెల్లడించింది. 2010 తర్వాత నగదు కొరత ఇంతటి స్థాయిలో ఉండటం ఇదే ప్రథమం.

**బ్యాంకింగ్ మార్జిన్లపై ప్రభావం**

నిధులు లేక సతమతమవుతున్న బ్యాంకు లు తమ మార్జిన్లపై ప్రతికూల ప్రభావం చూపనున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు విశ్లేషకులు. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ గణనీయంగా పడిపోతుండటం, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు భగ్గుమంటుండటంతోపాటు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు లిక్విడిటీ తగ్గడానికి ప్రధాన కారణాలని నిపుణులు అంచనావేస్తున్నారు. రూపాయి పతనాన్ని అడ్డుకట్ట వేయడానికి రిజర్వు బ్యాంక్ తనవద్దనున్న డాలర్లను విక్రయిస్తున్నది. అలాగే వేరియబుల్ రేపోరేటు వేలాన్ని నిర్వహిస్తున్నది. బ్యాం కింగ్ వ్యవస్థలోకి నిధుల ప్రవాహాన్ని పెంచేందుకు రోజువారిగా వేలం నిర్వహిస్తున్నది. గడిచిన పదిహేను రోజుల్లోనే రెండుసార్లు నిర్వహించిన వేలం ద్వారా రూ.1.45 లక్షల కోట్ల నిధులను మార్కెట్లోకి చొప్పించింది.

**ఆర్థిక రంగానికి చేటు**

నిధులు లేక బ్యాంకులు సతమతమవుతుండటం దేశ ఆర్థిక వ్యవస్థకు చేటు చేయనున్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసుకుంటున్న భారత ఆర్థిక వ్యవస్థకు బీటలు పడే ప్రమాదం ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు. అతిపెద్ద బ్యాంకులు తమ రుణాలు ఇవ్వడానికి వెనుకంజ వేసే అవకాశాలుండటంతో అతిపెద్ద ప్రాజెక్టులు నత్తనడకన సాగే ప్రమాదం ఉన్నదంటున్నారు. మరోవైపు డిపాజిట్లు అంతంత మాత్రంగానే ఉండటంతో బ్యాంకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థలు నగదు కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో ఎన్‌బీఎఫ్‌సీలు అత్యధిక వడ్డీకి రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నిధుల కొరత రాకుండా పలు చర్యలు తీసుకోవాలి.

# ఆర్థిక మంత్రి జాన్ మథాయి రాజీనామాకు దారి తీసిన కేంద్ర బడ్జెట్ లీక్ నార్త్ బ్లాక్‌లో బడ్జెట్ ముద్రణ ఎప్పటినుంచంటే



వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌కు సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సిద్ధం అయ్యారు. శుక్రవారం సంప్రదాయం ప్రకారం హాల్వా వేడుకలో పాల్గొని ఆర్థికశాఖ అధికారులకు హాల్వా పేరుపేరున పంపిణీ చేశారు. హాల్వా వేడుకతో నార్త్‌బ్లాక్‌లో గల బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌లో బడ్జెట్ ముద్రిస్తారు. బడ్జెట్‌ను పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే వరకూ బడ్జెట్ తయారీలో నిమగ్నమైన అధికారులు, సిబ్బంది నార్త్‌బ్లాక్‌లోనే ఉంటారు. నార్త్ బ్లాక్‌లో గల ప్రభుత్వ ప్రెస్.. ఆర్థిక, హెూంశాఖ కార్యాలయాల మధ్య ఉంటుంది. నార్త్‌బ్లాక్‌లోని ప్రభుత్వ ప్రెస్‌లోనే అన్ని వేళ్లలో బడ్జెట్ ముద్రణ జరుగలేదు. ఎందుకిలా జరిగిందో తెలుసుకుందామా..?! భారత్ రిపబ్లిక్‌గా మారిన తర్వాత 1950లో మింట్‌రోడ్‌లోని రాష్ట్రపతి భవన్‌లో ప్రెస్ ఉండేది. అదే ఏడాది రాష్ట్రపతి భవన్ ప్రెస్ నుంచి కేంద్ర బడ్జెట్ లీక్ అయ్యింది. అప్పటి వరకూ కొన్నేండ్లుగా రాష్ట్రపతి భవన్ ప్రెస్‌లోనే బడ్జెట్ ప్రింటయినా రహస్య గోప్యత ఉల్లంఘన జరుగలేదు. 1950లో బడ్జెట్ లీక్ అయిన తర్వాత దేశానికి అత్యంత ముఖ్యమైన బడ్జెట్ పత్రాలు మరింత సురక్షిత ప్రదేశంలో ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ పత్రాలు లీక్ కావడంతో అప్పటి ఆర్థిక మంత్రి జాన్ మథాయి శక్తిమంతుల ప్రయోజనాలు కాపాడుతున్నారని విమర్శలు ఎదుర్కొన్నారు. దీంతో పార్లమెంట్‌కు బడ్జెట్ సమర్పించిన వెంటనే తన పదవికి రాజీనామా చేశారు. ప్రణాళికా సంఘానికి నిరసనగా జాన్ మథాయి తన పదవికి రాజీనామా చేశారు. 1980లో బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌ను నార్త్ బ్లాక్‌లోని ఆర్థిక, హెూంశాఖ కార్యాలయాల మధ్యకు మార్చారు. కేంద్ర బడ్జెట్ తయారీ అత్యంత సురక్షితం, గోప్యంగా సాగేది. ఈ సెక్యూరిటీని మరింత పెంచారు. బడ్జెట్ ప్రింటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి 'లాక్-ఇన్- పీరియడ్' అమల్లోకి వస్తుంది. అంటే ఆర్థికశాఖ అధికారులు, సిబ్బంది నార్త్ బ్లాక్‌లోని ప్రింటింగ్ ప్రెస్‌లోనే ఉండిపోతారు. వారికి బయటి ప్రపంచంతో సంబంధాలు ఉండవు. ఫోన్లను కూడా లోపలికి అనుమతించరు. పార్లమెంట్‌కు కేంద్ర బడ్జెట్ సమర్పించిన తర్వాతే వారు బయటకు వస్తారు.

# రిపబ్లిక్ డే డిస్కౌంట్.. రిలయన్స్ డిజిటల్‌లో రూ.67,499లకే మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా



గతేడాది మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్‌ను గతేడాది భారత్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ నేపథ్యంలో విక్రయాలను ప్రోత్సహించడానికి వీలుగా ఈ మోటరోలా ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్ ధరపై భారీ డిస్కౌంట్ అందిస్తోంది. 12జీబీ ర్యామ్‌తోపాటు క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్3 ప్రాసెసర్‌తో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా లాంచింగ్ ధర రూ.99,999. కాగా, ఇప్పుడు రూ.79,999లకే సొంతం చేసుకోవచ్చు. 50-మెగా పిక్సెల్ డ్యుయల్ ఔటర్ కెమెరా, 32- మెగా పిక్సెల్ ఇన్నర్ కెమెరా సెటప్‌తో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్‌ను రిలయన్స్ డిజిటల్ స్టోర్లలో కొనుగోలు చేస్తే రూ.10 వేల డిస్కౌంట్ అందిస్తోంది. రిలయన్స్ డిజిటల్ ఇండియా సేల్ ఈ నెల 26తో ముగుస్తుంది. దీంతోపాటు రూ.6,999 విలువ గల మోటో బడ్స్ ం కూడా అందిస్తోంది. ఈ ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఐసీఐసీఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంక్, బీవోబీ కార్డ్, ఫెడరల్ బ్యాంకు కార్డులపై రూ.2,500 వరకూ డిస్కౌంట్‌తో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ రూ.67,499లకు సొంతం చేసుకోవచ్చు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ గతేడాది జూలైలో ఆవిష్కరించారు. క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్‌గా అందుబాటులో ఉంది. ఈ ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం (1080ఐ2640 పిక్సెల్స్) ఎల్‌టీపీఓ పోలెడ్ ఇన్నర్ డిస్‌ప్లే విత్ 165 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 4- అంగుళాల కవర్ డిస్‌ప్లే (1080ఐ1272 పిక్సెల్స్) ఎల్‌టీపీఓ పోలెడ్ ప్యానెల్ విత్ 165 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్), 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ 2ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఉంటాయి. ఈ కెమెరాలు ఫోల్డబుల్ ఔట్‌సైడ్‌గా నిలుస్తాయి. 32-మెగా పిక్సెల్ కెమెరా ఇన్‌సైడ్ ఉంటుంది. ఈ ఫోన్ 5జీ, 4జీ ఎల్‌టీఈ, వై-ఫై 6ఈ, బ్లూటూత్ జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ కనెక్టివిటీ, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ ఉంటుంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ స్కానర్ ఉంటది. 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్, 15వాట్ల వైర్‌లెస్ చార్జింగ్, 5వాట్ల రివర్స్ వైర్‌లెస్ చార్జింగ్ మద్దతుతో 4,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోందీ ఫోన్.

# అదానీకి శ్రీలంక సర్కారు షాక్!




విద్యుత్ కొనుగోలు ఒప్పందం రద్దు?

విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి సంబం?ధించి ఆంధ్రప్రదేశ్

ఉన్నతాధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పిందన్న ఆరోపణలపై అమెరికాలో దర్యాప్తు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌నకు తాజాగా మరో షాక్ తగిలింది. ఆ ఆరోపణల నేపథ్యంలో శ్రీలంక కూడా తమ దేశంలో అదానీ గ్రీన్ ఎనర్జీ నిర్మిస్తున్న పవన విద్యుత్ ప్రాజెక్టులపై దర్యాప్తు ప్రారంభించినట్లు అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎఫ్‌పీ కథనం పేర్కొంది. అంతేకాదు, గత ఏడాది మే నెలలో అదానీ గ్రీన్ ఎనర్జీతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ దేశ విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారని తన కథనంలో వెల్లడించింది. శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని మన్నార్, పూణెరిన్‌లో మొత్తం 484 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు ఆ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి చేసే విద్యుత్‌ను 20 ఏళ్ల పాటు కొనుగోలు చేసేందుకు ఆ దేశ మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అదంతా అవాస్తవం: అదానీ గ్రూప్ ఈ వార్తలను ఖండించింది. అవి పూర్తిగా తప్పుడు, పక్కదోవ పట్టించే కథనాలేనని తన ప్రకటనలో పేర్కొంది. "ప్రాజెక్టు పూర్తిగా రద్దు కాలేదు. సాధారణ సమీక్ష ప్రక్రియలో భాగంగా శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం గత సర్కారు హయాంలో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పంద చార్జీలను పునః సమీక్షించాలని నిర్ణయించింది. శ్రీలంక పునరుత్పాదక రంగంలో 100 కోట్ల డాలర్ల (రూ.8,600 కోట్లు) పెట్టుబడులు పెట్టడంతో పాటు ఆ దేశ హరిత ఇంధన రంగం, ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించే విషయంలో తమ గ్రూప్ కట్టుబడి ఉంద"ని అదానీ గ్రూప్ అధికారిక ప్రతినిధి పేర్కొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com